


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

ఆదివారం | 20 జులై 2025 | పేజీలు 8

# ప్లాస్టిక్ రక్కసిని నిర్మూలిద్దాం

**స్వచ్ఛాంధ్రలో మనందరం భాగస్వాములం అవుద్దాం**

**ప్రతి నెల మూడో శనివారం 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర'ను నిర్వహించాలి**

**మంత్రి డాక్టర్‌స్వామి, ఎమ్మెల్యే కందుల, కలెక్టర్ అన్సారియా పిలుపు**

మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతను నిర్వహించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర'లో భాగంగా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, మార్కా పురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి శనివారం మార్కాపురంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని, ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించరాదని ప్రజలకు చెప్పారు. ప్రతినెలా మూడో శనివారం 'స్వర్ణాంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర'లో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలలో 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం' అనే ఇతివృత్తంతో ఈ నెలలో అవగాహన



మిగతా 6లో



**సంక్షోభంలో కూడా సూపర్ సిక్స్ పథకాలు అమలు**

**అర్హులందరికి సంక్షేమ పథకాలు**

**ఏడాది పాలనలోనే కొత్తపట్నం మండల అభివృద్ధికి కృషి**

**'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే దామచర్ల**

# ప్రతి హామీని అమలు చేస్తాం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మండలంలో సుడిగాలి పర్యటించారు. శనివారం సాయంత్రం నుండి మడనూరు, ఈతముక్కల, రాజుపాలెం, గమండ్లపాలెంలో దామచర్ల జనార్దన్ పర్యటించారు. పార్టీ నాయకులు భారీ ర్యాలీతో బ్రహ్మారథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలన్నీ తూచా తప్పకుండా పాటించారన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా



మిగతా 6లో

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా మెరుగైన వైద్యసేవలు



**ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు చేరువగా ప్రభుత్వ వైద్యం**

**రూ.9 కోట్లతో జిల్లాలో 18 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం**

**ప్రభుత్వ వైద్యశాలను ప్రారంభించిన మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వావి, ఎమ్మెల్యే కందుల**

తర్లుపాడు, మేజర్‌న్యూస్ : పేదరికం లేని సమాజమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శనివారం తర్లుపాడు మండల కేంద్రంలో రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి స్వామి, స్థానిక శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డితో ప్రారంభోత్సం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాని కట్టుబడివుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత జిల్లాలో ఇప్పటి వరకు రూ.9 కోట్లతో 18 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిర్మించడం జరిగిందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ఈ నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ఎవరికైనా గుండె నొప్పి వస్తే వెంటనే ఈసిజి తీసి అవసరమైతే రూ 40 వేల రూపాయల విలువ గల ఇంజెక్షన్‌ను స్టేమి కార్యక్రమం కింద సంబంధిత వ్యక్తికి వేసే సదుపాయాన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కల్పించడం జరిగిందన్నారు. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పించన్ రూ 4 వేల రూపాయలకు పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. అనంతరం తర్లుపాడు మండలం, సీతానాగులవరం గ్రామంలో 25 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లకు మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డితో కలసి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో తర్లుపాడు ఎంపిపీ భూలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, ఎస్‌సి కార్పోరేషన్ ఈడి అర్జున్ నాయక్, నియోజక వర్గ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





పేర్నమిట్ట 39వ డివిజన్ పీర్లమాన్యంలో సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఇంటింటికి తెలుగుదేశంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేసి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.



8 లో...

# డ్రోన్ నిఘాలో ఒంగోలు నగరం

**35 డ్రోన్ కెమారాలతో నగరంపై నిరంతరం నిఘా**

**జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాలతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట**



## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

కొల్లూరు, మేజర్‌న్యూస్:ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకునే విధంగా అంగన్వాడీ కార్యకర్తలు కృషి చేయాలని కొల్లూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని తెలిపారు. శనివారం కొల్లూరు 2 అంగన్వాడి కేంద్రంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో రజనీ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం విస్తృతంగా ప్రణాళికలను రూపొందించింది అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులైన ప్లాస్టిక్ కప్పులు క్యారీ బ్యాగులు ప్లేట్లు వంటి వాటిపై ప్రభుత్వం పూర్తి గా నిషేధించింది అన్నారు. ప్రజలందరూ దీర్ఘకాలం ఉపయోగపడే వస్తువులను వాడాలన్నారు. అందుకు అరటి నారు జనపనారు బాదం ఆకులు, వస్త్రపు సంచులను ప్రజలు వాడాలన్నారు. ప్లాస్టిక్ నిషేధం ద్వారా కాలుష్యం తగ్గి స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన వాతావరణ ఏర్పడుతుందన్నారు. ముందుగా ప్రజలందరూ ప్లాస్టిక్ నిషేధం పై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్వాడి కార్యకర్తలు మాధవి, ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్లు మార్జిన్లు ఆక్రమణల తొలగింపు



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణంలోని రహదారి మార్జిన్లలో ఉన్న ఆక్రమణల తొలగింపుకు శ్రీకారం చుట్టినట్లు మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు తెలిపారు. నెహ్రూ బొమ్మ సెంటర్లో శనివారం నిర్వహించిన ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించి మాట్లాడుతూ రహదారి మార్జిన్ లను ఆక్రమించి వ్యాపారాలు చేసుకోవడం వల్ల రహదారులు కుచించుకుపోయి ట్రాఫిక్ సమస్య అధికమవుతుందన్నారు పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దటంలో భాగంగా ఆక్రమణలను తొలగిస్తున్నామన్నారు. వ్యాపారులు స్వచ్ఛందంగా తమ ఆక్రమణలను తొలగించుకుని సహకరించాలన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పట్టణాని సుందరంగా తీర్చిదిద్దాలని నిరంతర శ్రమిస్తున్నారని తద్వారా పట్టణంలో ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టాలని కోరారు.

## ఇంటి నుంచి దుర్వాసన.. పోలీసులకు సమాచారం



కొల్లూరు, మేజర్‌న్యూస్: కూలీ పని చేసుకుని జీవనం సాగించే కోన శ్రీనివాసరావు(53) ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. ఆ నివాసం నుండి దుర్వాసన వెలువడటంతో గమనించిన చుట్టుపక్కల నివాసాలు ఉండేవారు 100 కి ఫోన్ చేసి సమాచారం చేరవేశారు. దీనితో కొల్లూరు ఎస్ఐ అమరవర్ధన్ తన సిబ్బందితో కలిసి ఆ నివాసం తలుపులు తెరవగా వ్యక్తి మృతదేహం పాడైపోయి దుర్వాసనతో కనిపించింది. విషయం తెలుసుకున్న భార్యా పిల్లలు అక్కడికి చేరుకున్నారు. కొంత కాలంగా మృతుడు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెంది ఉంటాడని వారు, పోలీసులు తెలిపారు. తమ పరిశీలనలో సైతం ఈ విషయాన్ని నిర్ధారించుకున్న పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు శనివారం అప్పగించారు.

## స్వచ్ఛ ఆంధ్ర నిర్వహించిన అధికారులు




వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో స్వచ్ఛంద ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులు,అధికారులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్,తహసిల్దార్ సుశీల, ఈఓపిఆర్డి శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు,పంచాయతీ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భావితరాలకు మెరుగైన వాతావరణ కల్పనకు కృషి చేద్దాం: డిఎస్పీ

సూర్య ప్రతినిధి బాపట్ల: స్వతహాగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించండి భావి తరాలకు మెరుగైన ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఆర్ డిఎస్పి విజయ సారథి అన్నారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌లు, పోలీస్ కార్యాలయాల్లో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వహించారు. స్టేషన్లు/కార్యాలయాలను శుభ్రం చేయడంతో పాటుగా పరిసరాలలో వుండే చెత్తా చెదారం, పిచ్చి మొక్కలను తొలగించారు. పబ్లిక్ ప్రదేశాలు, ప్రకృతిలో ప్లాస్టిక్ వ్యర్థాలు తగ్గింపు, సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం నిరోధించడం, పర్యావరణ అభివృద్ధి, పరిశుభ్రమైన వాతావరణం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం





పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రారంభించి ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమం నిర్వహించాలని ఇచ్చిన సూచనలతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా ఏఆర్ డీఎస్పీ విజయ సారధి, ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, ఎమ్.టి ఆర్ఐ శ్రీకాంత్, ఇతర పోలీసు అధికారులు ఏఆర్ సిబ్బంది అందరు కలిసి పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఉన్న పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను, ఎస్పీ క్యాంప్ కార్యాలయాన్ని వాటి పరిసరాలను శుభ్రం చేశారు. భావితరాలకు మెరుగైన ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఆర్ డిఎస్పి తెలిపారు.

## ప్లాస్టిక్‌పై అవగాహన ర్యాలీ: ఎంపిడివో నర్రా నాగలక్ష్మి





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలి అని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి సూచించారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి అధ్యక్షతన నిజాంపట్నం కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన నిజాంపట్నం లోని శనివారం ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంవత్సరంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు వాడకం వదిలి వస్త్రపు సంచులను, గాజు లేక స్టీలుగ్లాసులను వాడకం ప్రారంభించాలన్నారు. పర్యావరణాన్ని కాపాడాలన్నారు. స్వచ్ఛభారత్ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్ వద్ద విద్యార్థులకు ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రాక్టికల్ గా చూపించారు. పంచాయితీ కార్యాలయం నుండి హై స్కూల్ మీదగా ర్యాలీగా బయలుదేరి డంపింగ్ యార్డ్ వద్దకు వెళ్లి మానవహారంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కే. తిరుపతి రావు, ఎంఈఓ జి. శేషుగోపాలం, ప్రధానోపాధ్యాయులు శివన్నారాయణ ప్లాస్టిక్ వాడకంపై వచ్చు పరిణామాలను విద్యార్థులకు తెలియపరిచారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్ ప్రాంగణంలో కొబ్బరి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూసీఏఈ, వెలుగు సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఉపాధ్యా యులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని బావాజీ పాలెం, పల పట్ల, దిండి, గ్రామ పంచాయితీలో ఎంపీడీవో నర్రా నగలక్ష్మి కార్యక్రమంలో పాల్గొని ప్లాస్టిక్ వ్యర్థాలు పై వచ్చే పరిణామాలను గురించి ప్రజలకు వివరించారు.

## భావితరాల భవిష్యత్తు కోసం ప్లాస్టిక్ నిషేధిద్దాం






రేపల్లె, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రజలందరూ అర్థం చేసుకొని ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని ఆర్.డి.ఓ నాగలక్ష్మి కోరారు. శనివారం స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ రేపల్లె కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనగాని శివ ప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు కాలువల్లో వేయడం ద్వారా మురుగు నీరు చేరి దోమల వ్యాప్తి చెంది అనారోగ్యం పాలవుతున్నామని ఈ ప్లాస్టిక్ భూమిలో కలవడం వలన జల కాలుష్యం పర్యావరణ కాలుష్యం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కట్ట మంగ, తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు,పట్టణ సీఐ మల్లికార్జున రావు, కృష్ణా పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు, తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక రామ కృష్ణ, గోగినేని పట్టాభి రామారావు, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మున్సిపల్ అధికారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భట్టిప్రోలులో స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛంద ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని,పరిసరాల పరిశుభ్రత పై శ్రద్ధ చూపాలని నినదించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ వెంకట రమణ,తహసిల్దారు ఎం శ్రీనివాసరావు,ఆర్ ఐ ఫణి కుమార్, ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ,పాఠశాలల, ఉపాధ్యా యులు, విద్యార్థులు,పంచాయతీ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధికి సహకరించాలి

నగరం, మేజర్‌న్యూస్: పోలీసులు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావటం అభినందనీయమని, భవిష్యత్‌లో ఆలయ అభివృద్ధికి సహకరించాలి శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం కార్యదర్శి యల్లాప్రగడ సీతాపతి అన్నారు. శనివారం మండల కేంద్రమైన నగరం-శ్రీగిరిపురంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో స్థానిక ఎస్ఐ భార్గవ్, సిబ్బంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ భార్గవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకుని సన్మార్గంలో నడచుకోవాలని, తీరప్రాంతంలో వున్న ఈ ఆల యం భక్తులకు వరంలాంటిదన్నారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సిహెచ్‌విఎస్ఎస్ ప్రసాద్, జొన్నా శివసాంబయ్య, మట్ట శ్రీనివాసరావు, తాడివాక హరిబాబు, ఇంకొల్లు వీరబాబు, ఊరా సుబ్బారావు, నల్లపాటి వెంకట సుబ్బారావు, సాయినాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మంచి పనులే ఉన్నతులుగా తీర్చిదిద్దుతాయి: ఎస్సై భార్గవ్



నగరం, మేజర్ న్యూస్ : సేవ చేసిన ప్రతి ఒక్కరినీ సమాజం గుర్తిస్తుందని, అందుకు పదవులు, ఉద్యోగాలు అవసరంలేదని, మంచి మనసుతో చేసిన పనులే ఉన్నతులనుగా తీర్చిదిద్దుతుందని ఎస్ఐ భార్గవ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన నగరం-శ్రీగిరిపురంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో భారత సేవా రత్న నేషనల్ అవార్డు పొందిన నగరం గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు, హిందూ ధర్మసేవా తత్పరులు యల్లాప్రగడ సీతాపతికి అభినందన కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో పలువురు డాక్టర్ సీతాపతిని సత్కరించారు. కార్యక్రమంలో బండారు శ్రీనివాసరావు, ఇంకొల్లు వీరబాబు, పివిచింతారావు, సిహెచ్‌విఎస్ఎస్ ప్రసాద్, జజ్జువరపు సురేష్, కొలగాని సునీత, పడమట వెంకటేశ్వరరావు, జొన్న శివసాంబయ్య, మట్ట శ్రీనివాసరావు, సాయి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యా దోపిడీ

- మా వద్ద పుస్తకాలు కొనాల్సిందే
- కానరాని ఫీజుల వివరాలు తెలిపే సూచిక
- మండలంలో ఇద్దరు ఎంఈఓలు ఉన్నా చర్యలు శూన్యం
- తల్లిదండ్రుల ఆవేదన



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలో ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టే అధికారులే లేరు,.. ప్రైవేట్ విద్యాసంస్థలలో వారి వ్యాపార లావాదేవీలతో తీసుకొచ్చిన పుస్తకాలను తప్పనిసరిగా కొనాల్సిందేనన్న పరిస్థితులు దాపురించాయి. ఇవి అన్ని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమైనను. చీమకుర్తి మండల పరిధిలో ఉన్న సుమారు 20కు పైగా ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థలలో ఇదే తంతు కొనసాగు తున్నా ఇద్దరు ఎంఈఓ లు ఏమాత్రం పట్టీ పట్టనట్లు, వారి ఆగడాలకు ప్రోత్సాహం ఇస్తున్నట్లు, ప్రతి ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల వివరాలను బోర్డు ద్వారా ప్రదర్శించాల్సి ఉంది. అలాంటి ఆనవాళ్లు ఎక్కడా లేవు. ఎవరికి ఎక్కడ అంది వచ్చిన కాడికి వారు వసూలు చేసుకోండి అన్న ప్రోత్సాహాన్ని విద్యాశాఖ అధికారులే పరోక్ష సహకారాన్ని అందిస్తున్నారు. ఎన్ని ఆశలతో తల్లిదండ్రులు పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో చదివించి ఉన్నత శిఖరాలకు పంపించాలన్న ఆశలను ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ విద్యాసంస్థలు, ఆర్థిక దోపిడీని కొనసాగిస్తున్నారు. ఈ భారాన్ని తగ్గించే చర్యలను అధికారులు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వెలిబుచ్చుతున్నారు.

## 'స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర'లో ఫారెస్టు రేంజర్ ఉమామహేశ్వరరెడ్డి




కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో రేంజర్ టి.ఉమా మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. తాడేవారిపల్లి ఘాట్ రోడ్డు, డిజిపేట కోనపల్లి ఘాట్ రోడ్డు అడవులు, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఏరివేత కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా రేంజర్ ఉమా మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యాన్ని దెబ్బతీస్తున్న ప్లాస్టిక్‌ను ప్లాస్టిక్ వాడకాన్ని అంచెలంచలుగా తగ్గించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్మాయంగా జనుమునార సంచులు వాడాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కనిగిరి డిప్యూటీ రేంజ్ అధికారులు, యమ్.రెడ్యా నాయక్, ఏ.వెంకట సుబ్బయ్య, ఏ.శ్రీహరి, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు జె.వెంకటేశ్వర్లు, పి.వి.సాయి కుమార్, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# నల్ల బర్లీ పొగాకు గ్రేడింగ్‌ను పరిశీలించిన ఏవో సుబ్బారెడ్డి



పంగులూరు, మేజర్‌న్యూస్: రైతులు నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్లే ముందు తప్పనిసరిగా ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యత ప్రమాణాల ప్రకారం పొగాకు గ్రేడింగు, తేమ 20శాతం లోపు ఉండేవిధంగా చూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి అన్నారు. మండల కేంద్రం పంగులూరులో రైతుల ఇల్లదగ్గర పొగాకు గ్రేడింగ్‌ను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రేడింగు,తేమ శాతం, చెక్కు పై పట్టలు విషయంలో కొన్ని జాగ్రత్తలు పాటించడం వల్ల ప్రభుత్వము నిర్ణయించిన మద్దతు ధరకు అమ్ముకొనుటకు అవకాశం ఉందని రైతులకు సూచించారు. చెక్కుపై పట్టలు చిరిగి పోకుండా మంచివి వేయాలని, పొగాకు గ్రేడింగ్ సక్రమంగా చేసుకుని ఏ గ్రేడ్ కి అంటే పై ఆకులు హెచ్‌డి ఆర, మొదటి రకం,హెచ్ డిఎం మధ్య ఆకుల గ్రేడ్ - రెండవ రకం, కింద ఆకుల గ్రేడ్ హెచ్డిఎక్స్ మూడవ రకం విడివిడిగా ఉండే విధంగా చూడాలన్నారు. పచ్చ ఆకు,బొగులు ఆకు లేకుండా గ్రేడింగ్ చేసి చెక్కులు కట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకొని రావటం వలన రైతుకు మంచి రేటు రావటము అదేవిధంగా తెచ్చిన పొగాకును తిప్పి పంపకుండా కొనుగోలు చేయడానికి అవకా శం ఉందన్నారు. కొనుగోలు కేంద్రానికి పొగాకు తెచ్చు రైతు తప్పనిసరిగా నిబంధనలు పాటించి కొనుగోలు కేంద్ర అధికారులకు సహకరించాల న్నారు. ఈపరిశీలనలో పంగులూరు రైతు సేవా కేంద్రం అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రావణి , రైతులు ఉన్నారు.

## జమ్ములపాలెం ఆదర్శ పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ బహూకరణ



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని మండల విద్యాధికారి-2 తన్నీరు బాలాజీ అన్నారు. జమ్ములపాలెం ఆదర్శప్రాథమిక పాఠశాలలో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మక్కెన వెంకట్రావు పాఠశాలకు 35 వేల రూపాయల విలువచేసే కంప్యూటర్ మరియు ప్రింటర్ బహుకరించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్యానందించి దాతల సహకారంతో పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ బహుకరించిన మక్కెన వెంకట్రావుని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కొమ్మినేని శ్రీనివాసరావు, భాగ్యలక్ష్మి, జ్యోతి, రమాదేవి, ఎస్‌యంసి చైర్మన్ యమున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ యమున, రామారావు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఈటెక్నో స్కూల్లో 'ఎల్లో డే' వేడుకలు

**మాక్ పోలింగ్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగం**







ఒంగోలు, మేజర్‌న్యూస్ : మంగమూరు రోడ్డులోని గాంధీ ఈ-టెక్నో స్కూల్లో ఎల్లో డేను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సి పల్ మాధురి ఆధ్వర్యంలో ఎల్లో డే అత్యంత వైభవంగా జరిగింది. ఎల్లో డే విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఎల్లో డేకు సంబంధించి పసుపు రంగు దస్తులతో అందరిని ఆకట్టుకున్నారు. అదే విధంగా పసుపు రంగు పండ్లు, ఫుడ్ ఐటమ్స్‌ను తీసుకొచ్చారు. అనంతరం కరస్పాండెంట్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో మాక్ పోలింగ్ జరిగింది. కరస్పాండెంట్ ఆళ్ల శ్రీనివాసరెడ్డితో పాటు ప్రిన్సిపల్ మాధురి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## యుటిఎఫ్ అడహక్ జిల్లా కార్యదర్శిగా సాంబశివరావు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ప్లస్ కళాశాలలో పిజిటి రసాయనిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేయుచున్న వి.సాంబశివరావును ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అడహక్ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం సాయంత్రం పామూరులో యుటీఫ్ డివిజన్ సమావేశంలో యుటీఎఫ్ ప్రతినిధులు సాంబశివరావును ఏకగ్రీవంగా ఎన్నుకోగా యుటిఎఫ్ నాయకులు, పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ప్లాంట్ పాథాలజీ పుస్తకం ఆవిష్కరించిన కదిరి పార్థసారథి




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భారత వ్యవసాయ పరిశోధన మండలి ఆరవ డీన్స్ కమిటీ సిఫార్సుల మేరకు పాఠ్యాంశాలను క్రోడీకరించి ఫండమెంటల్స్ ఆఫ్ ప్లాంట్ పాథాలజీ పుస్తకాన్ని కదిరిబాబురావు విద్యాసంస్థలలో పనిచేయుచున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ యన్.శంకరరెడ్డి రచించి కళ్యాణి పబ్లికేషన్స్ న్యూఢిల్లీ వారిచే ముద్రించిన పుస్తకాన్ని శనివారం కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్ధసారథి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్ధసారథి, డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, ఇరగని చలపతిరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రామాంజనేయులు, సంతోషి, డాక్టర్ అభిగ్న, డాక్టర్ అభిలాష్ నాయక్, జూనియర్ అసిస్టెంట్ ఖాసింబాషా, యం.కాశిరెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలం బుధవాడ గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు చీమకుర్తి చెందిన రిటైర్డ్ టీచర్ గుర్రం చెంచయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు కిరణ్, కుమార్తె లక్ష్మి విద్యార్థులకు పుస్తకాలు నోట్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారులు శివాజీ, ఎల్వి నరసింహారావు లు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మనోహర్, వైస్‌చైర్మన్ పి.సుబ్బాయమ్మ,, ఉపాధ్యాయులు నల్లూరి వెంకటేశ్వరరావు, హెచ్ఎం పాపారావు, వి.అనురాధ, హసీనా మరియు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా విశ్వ బ్రాహ్మణ సంఘం



పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కస్యాపురం గ్రామస్తులు కోటపాటి లక్ష్మి తల్లి మేరుమూరి గోవిందమ్మ అనారోగ్యంతో చనిపోగా, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారిని పంగులూరు విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అండగా నిలిచింది. జిల్లా సంఘం, దాతల సహకారంతో మండల విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గోవిందమ్మ మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయల నగదును వారి కుటుంబ సభ్యులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మునగంటి నరసింహ చారి, సంఘ గౌరవ అధ్యక్షులు టి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి తక్కెళ్ళ పాటి నాగేంద్రప్రసాద్, కోశాధికారి ఆర్.శ్రీనివాసరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# బాపట్లను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి: కలెక్టర్







బాపట్ల మేజర్ న్యూస్: సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత జిల్లాగా బాపట్ల ను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంతో కలిగే నష్టాన్ని వివరిస్తూ అవగాహన ర్యాలీని శనివారం స్థానిక బాపట్ల పట్టణంలో నిర్వహించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం ప్రాణాంతకం, భావితరాల కోసం పర్యావరణాన్ని కాపాడుకుందాం, ప్రకృతిని ప్రేమిద్దాం- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అంటూ విద్యార్థులు పెద్దపెట్టున నినదించారు. ర్యాలీలో 2000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా చెత్త డంపింగ్ యార్డు వద్దకు చేరుకున్న వేలాదిమంది విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై కలెక్టర్ స్వయంగా అవగాహన కల్పించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి కలిగే నష్టాన్ని వివరించారు. భూమిలో కుళ్ళిపోయే వ్యర్థాలు ఒక బుట్టలో, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరొక బుట్టలో వేసేలా మీ ఇంటి నుంచి వ్యర్థాలను విభజించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు, ప్రజలందరితో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా కలెక్టర్, బాపట్ల శాసనసభ్యులు కలసి పారిశుద్ధ్య కార్మికులను పుష్పమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధికి కారణమయ్యే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తి, విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా నిషేధించామని ప్రకటించారు. ప్రమాదకరంగా మారుతున్న ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించుకోవాలన్నారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధిస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను 70 శాతం జిందాల్‌కు తరలించామన్నారు. దశాబ్దాలుగా ప్లాస్టిక్ కవర్లు, సంచులు వినియోగించే అలవాటును ప్రజలు మార్చుకోవాలన్నారు. గుడ్డ సంచులు, స్టీల్, కాగితపు గ్లాసులనే వాడాలన్నారు. ఎమ్మెల్యే వేగేశన మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రజలు పూర్తిగా నిలిపి వేయాలని కోరారు. ప్లాస్టిక్ వాడకంతో కలిగే అనర్థాలను ప్రజలు గుర్తించి, నిలిపివేయాలన్నారు. ప్రజల్లో చైతన్యం రావాలని ఆయన కోరారు. ప్రమాదాల నుంచి తప్పించుకోవడానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలన్నారు. సమాజమే దేవాలయంగా భావించాలాన్నారు. అనంతరం బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలను వివరించారు. డిపిఓ ప్రభాకర్ రావు, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, ఆర్డీవో గ్లోరియా, సిపిఓ షాలేమ్ రాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## బీసీ బాలికలకు హాస్టల్ వసతి కల్పించాలి

**– బిజెపి నాయకులు కృష్ణారావు మంత్రికి వినతి**

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామికి భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు బీసీ బాలికలకు హాస్టల్ వసతి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దయచేసి బాలికలకు హాస్టల్ వసతిని ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సతీష్, రమేష్, మునెయ్య, రాజు తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు నిరంతరం కొనసాగిస్తా: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక అమరావతి గ్రౌండ్‌లో శనివారం జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. వైద్యశిబిరంలో 425 మంది కంటి సమస్యలు ఉన్నవారు హాజరు కాగా శంకర కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మహిత పరీక్షలు నిర్వహించి 314 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. ఆపరేషన్లు అవసరమైన వారిని ఈ నెల 27న 110 మంది, 29న 110 మంది, 31న 94 మందిని ప్రత్యేక వాహనాలలో గుంటూరు శంకర కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి ఆపరేషన్లు చేయించడం జరుగుతుంది. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కంటి వైద్యశిబిరాన్ని సందర్శించి రోగులను పలకరించారు. వెనుకబడిన కనిగిరి ప్రాంతం పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిరంతరం కొనసాగిస్తానని తెలిపారు.

## శాకాంబరీ మాతగా పార్వతీదేవి



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని నందిరాజు తోట గ్రామంలో కొలులవైన శ్రీ గంగా పార్వతీ సమేత ఓంకార బ్రహ్మలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆషాఢ శుక్రవారం సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ పార్వతి అమ్మవారు శాఖంబరీ మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా విశేష పూజలు అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఆలయ ప్రధాన అర్చకులు శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమ పూజ జరిపారు. భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మరీదు వెంకటేశ్వరరావు, నందిరాజు తోట భక్తసమాజం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పి4తో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక బలోపేతం





బాపట్ల రూరల్ మేజర్ న్యూస్: పి4 విధానం ద్వారా నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయవచ్చని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. శనివారం, నందిరాజు తోట గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 పద్ధతిలో నిరుపేద కుటుంబాలకు సహాయం చేయవచ్చు అనే విధానాన్ని ఆయన రూపొందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. నందిరాజు తోట మరియు హైదరపేట గ్రామాలలో గతంలో 83 మందిని బంగారు కుటుంబాలుగా చేర్చడం జరిగిందని వారిలో సర్వే అనంతరము 16 కుటుంబాలను బంగారు కుటుంబాలను తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇప్పుడు కొత్తగా 39 మందిని బంగారు కుటుంబాలుగా ఎంపిక చేయడమైనది అన్నారు. ఇప్పటివరకు రెండు గ్రామాలలో 106 మందిని బంగారు కుటుంబాలుగా ఎంపిక చేయడమైనదని వారిలో 12 కుటుంబాలు షెడ్యూలు తెగలకు(ఎస్.టి) చెందిన వారిని, 57 కుటుంబాలు షెడ్యూల్ కులాలకు( ఎస్ సి ) చెందిన వారని, 36 కుటుంబాలు వెనుకబడిన తరగతులు( బిసి ) చెందిన వారిని, ఒక కుటుంబం ఇతరులకు( ఓసి ) చెందిన వారని ఆయన తెలిపారు. నందిరాజుతోట గ్రామంలో సుమారు 1050 కుటుంబాలు ఉన్నాయని, ఇక్కడ 3 వేలు పైచిలుకు జనాభా నివసిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, సిపిఓ షోలేమ్ రాజు, బీసీ సంక్షేమ అధికారి శివలీల, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి.గ్లోరియా, ఎంపీడీవో బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు , డ్రైనేజీ పనులకు భూమిపూజ



రేపల్లె మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రతి వార్డులు సీసీ రోడ్లు డ్రైనేజీ సమస్యల తలెత్తకుండా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రత్యేక నిధులను కేటాయిస్తూ పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. శనివారం పట్టణంలోని వివిధ వార్డుల్లో మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున డ్రైన్ లైన్ సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ 23 వ వార్డులో లాల్ బహదూర్ స్కూల్ ఎదురు సీసీ రోడ్లు డ్రైనేజీ 26 వ వార్డులో తమలపాకులవారి వీధి సి సి రోడ్ 3వ వార్డులో నరసింహ వారి వీధి డ్రైన్ పదకొండు లక్షల ఐదు వేల రూపాయలతో నిర్మిస్తున్నామని తెలిపారు. నాలుగు ఐదు వార్డులో నలబై లక్షల రూపాయలతో డ్రైనేజ్ లైన్ సిసి రోడ్ల నిర్మాణం అరవపల్లి పంప్ హౌస్ వద్దకు సిసి రోడ్ నిర్మాణం నాలుగో వార్డులో మూడు లక్షల ముప్పై వేల రూపాయలు సిసి రోడ్ డ్రైన్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. 9వ వార్డు చిరువోలు వారి వీధి ఎనిమిది లక్షల ముప్పై వేల రూపాయలతో సిసి రోడ్ నిర్మాణం 13వ వార్డు వడ్డెర కాలనీలో పదహారు లక్షల డెభై వేల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నాం అన్నారు. 21వ వార్డులో కమ్యూనిటీ హాల్‌తో అదనపు గదల నిర్మాణం 14వ వార్డులో వినాయక గుడి పక్క సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతు న్నామని అనగాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మేకా రామ కృష్ణ, గోగినేని పట్టాభి రామారావు,మాజీ కౌన్సిలర్ పంతాని సాయి కుమార్, మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ యార్లగడ్డ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చేనేత దినోత్సవాన్ని నిర్వహించాలి

చీరాల, మేజర్‌న్యూస్: ఆగస్టు 7న చేనేత దినోత్సవం సందర్భంగా చీరాల నియోజకవర్గంలో ఆ వేడుకలను గొప్పగా నిర్వహించాలని ఎమ్మెల్యే మాలకొండయ్య అన్నారు. శనివారం చీరాల మండలం దేవాంగపురిపై గ్రామంలో సీనియర్ నాయకులు సిద్ధి వెంకట బుచ్చే శ్వరరావు అధ్యక్షతన జరిగిన చేనేత నాయకుల సమావే శంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. చీరాల చేనేత కుప్పడం చీరకు జాతీయస్థాయి అవార్డు అందుకున్న కలెక్టర్ వెంకట మురళితో కలిసి చేనేత కుప్పడం చీర మార్కెటింగ్ విషయం మీద ఒక ప్రణాళిక తయారు చేస్తున్నామని అన్నారు. అలాగే ఆగస్టు 7 చేనేత దినోత్సవం చీరాల నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని అన్నారు. చీరాల చేనేత ఖ్యాతిని నలు దిశలా చాటి చెప్పే విధంగా ఈ వేడుకలు నిర్వహించాలని అన్నారు. కార్యక్ర మంలో చేనేత నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పిల్లలను ఆకట్టుకునే విధంగా విద్యాబోధన ఉండాలి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను ఆకట్టుకునే విధంగా టీచర్లు పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా నుండి సోదన శిక్షణా బృందం గౌరవ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బాపట్లలోని అంగన్వాడీ టీచర్లకు 4 బ్యాచ్లవారీగా రెండు రోజులు పాటు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ టీచర్లు కేంద్రాలకు వచ్చే పిల్లలను సొంత బిడ్డల వలె చూడాలని, వారికి మంచి విద్యాబుద్ధులు నేర్పాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని ఆయన టీచర్లకు తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధ మాధవి, సిడిపిఓ లక్ష్మీపార్వతి, అంగన్వాడీ టీచర్లు, సోధన శిక్షణా బృందం తదితరులు పాల్గొన్నారు.



# కాలుష్య కారక సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించవద్దు





**దశాబ్దాలుగా కాలువల్లో ఉన్న పూడిక, చెట్లు తొలగింపు**

**స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర అవగాహనా ర్యాలీ, మానవహారం**

**ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పల్లెలు, పట్టణాలను స్వచ్ఛందంగా అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కనిగిరిలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణాంధ్ర అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి వివిధ శాఖ అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం సెంటర్ వద్ద నుండి కొత్తూరు అభయాంజనేయ స్వామి ఆలయం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం అక్కడే మానవహారం నిర్వహించి, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు ప్రజా ప్రతినిధులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి నెల మూడో శనివారం ఒక్కో నినాదంతో ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అక్కడే హైవే రోడ్డులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కనిగిరి బిపామూరు రోడ్డులో రహదారులకు ఇరువైపులా దశాబ్దాలుగా పూడిపోయిన డ్రైనేజీ కాలువల్లో వ్యర్ధాలను జెసిబిలు, ట్రాక్టర్ల ద్వారా ఎమ్మెల్యే స్వయంగా దగ్గరుండి పూడిక తీత పనులను చేపట్టారు. కనిగిరి మున్సిపాలిటీని ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి, డీఎల్డివో శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ కమీషనర్ పి కృష్ణమోహన్ రెడ్డి, తహశీల్దార్ ఏ.రవి శంకర్, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్ తమ్మనేని సుజాత, ఎంపిడిఓ ప్రభాకర్ శర్మ, టీడీపి నాయకులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, షేక్ ఫిరోజ్, రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, తమ్మనేని వెంకటరెడ్డి, షేక్ అహ్మద్, గుడిపాటి ఖాదర్, కె.మారుతీ కుమార్, వివిఆర్ మనోహరరావు, కె.నాగ ప్రసాద్, కె.సురేష్, నంబుల వెంకటేశ్వర్లు, ఐవి నారాయణ, బాలబాబు, తిరుపాలు, అధికారులు, సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి సీఎం సహాయనిధి

**సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన గొట్టిపాటి లక్ష్మీ**





దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే చంద్రబాబు లక్ష్యమని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శిలోని గొట్టిపాటి లక్ష్మీ నివాసం వద్ద నియోజకవర్గం లోని దాదాపు 40 మందికి 24 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహానిధి చెక్కులు పంపిణి దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మరెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వర రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు పుల్ల చెరువు సత్యనారాయణ (చిన్న), నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతే ప్రగతికి సోపానం

**ప్లాస్టిక్‌ను నిషేధించి, పర్యావరణాన్ని కాపాడుకుందాం**

**జిల్లా పోలీసు కార్యాలయంలో పరిసరాలను శుభ్రం చేసిన ఎస్పీ ఏఆర్ దామోదర్, సిబ్బంది**




ఒంగోలు, మేజర్‌న్యూస్:ప్లాస్టిక్‌ను నిషేధించి, పర్యావరణాన్ని కాపాడుకుందామని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పిలుపునిచ్చారు. ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి స్వచ్ఛత, శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, ర్యాలీ నిర్వహించి, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను కూడా చేశారు. పోలీస్ కార్యాలయ ఆవరణను శుభ్రం చేయడంతో పాటు చుట్టుపక్కల చెత్తను తొలగించి, పిచ్చి మొక్కలను గుణపం, పారలతో తీసివేశారు. ఎస్పీ మాట్లాడుతూ స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి విధి అని, స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం ద్వారా మనం మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో తోడ్పడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్ఆర్ స్కూల్ విద్యార్థులకు స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర గురించి, గుడ్, బ్యాడ్ టచ్, మాదక ద్రవ్యాల వలన జరిగే అనార్ధాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై జిల్లా ఎస్పీ గారు అవగాహన కల్పించారు. విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మధ్య తేడా తెలుసుకోవడం, ప్రేమ పేరుతో జరిగే మోసలపట్ల చట్టాలపై, ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా అవగాహన కల్పించారు. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, ఆర్ఐలు రమణ రెడ్డి, సీతారామిరెడ్డి, ఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యకు ప్రభుత్వం పెద్దపీట

**సుపరిపాలనలో తొలిఅడుగులో ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి**



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకుని ఉన్నత విద్యావంతులు విద్యావంతులు కావాలనే చంద్రబాబు ఆశయాన్ని నెరవేర్చాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. దర్శిలో ఎస్సీ కాలనీలో శనివారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం డాక్టర్ లక్ష్మీ నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి తెలియజేస్తూ ప్రచార నిర్వహిస్తున్నారు. ఒక ఇంటి వద్దకు రాగానే పిల్లలు అక్కడ కూర్చొని చదువుకోవటం డాక్టర్ లక్ష్మీ గమనించారు ఆ పిల్లల వద్దకు వెళ్లి చంద్రబాబు ఆశయాలను నెరవేర్ల నెరవేర్చవలసిన బాధ్యత విద్యార్థుల పైనే ఉందని చదువులకు ఆటంకం కలగ కూడదని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తల్లికి వందనం కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రతి ఇంటిలో చదువుకుంటున్న బిడ్డలకు పథకమును వర్తింపజేశారని ఆమె తెలిపారు. ప్రతి విద్యార్థి లోకేష్ అన్న రోల్డ్ మోడల్‌గా తీసుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని డాక్టర్ లక్ష్మి విద్యార్థులను కోరారు.

# క్లోజ్ ద షాప్

**ఆర్టీసీ బస్టాండ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్**

**షాపులో ధరల పట్టిక లేకపోవడంపై ఆగ్రహం**

**అధిక ధరలకు విక్రయించడంపై షాపును క్లోజ్ చేయించాలని అధికారులకు ఆదేశం**



మార్కాపురం,మేజర్‌న్యూస్:పట్టణంలో పర్యటించిన జిల్లాకలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆకస్మికంగా ఆర్టీసి బస్టాండును తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉన్న మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. బస్టాండ్ నుంచి ఎన్ని సర్వీసులు నడుపుతున్నారో అధికారులను అడిగి ఆరా తీశారు. ఈ క్రమంలో బస్టాండులోని ఒక షాపులో స్థానికంగా తయారైన తాగునీటి బాటిళ్లను అధిక రేటుకు విక్రయిస్తుండడాన్ని గుర్తించారు. ఎలాంటి ఎంఆర్‌పీ లేకుండా ఇష్టానుసారంగా విక్రయిస్తున్న స్థానికంగా తయారైన తినుబండారాల ప్యాకెట్లను కూడా ఆమె గమనించారు. షాపులో ధరల పట్టీ కూడా లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తాను ఈ షాపును తనిఖీ చేసి లోపాలను సరి చేసుకోవాలని నోటీసు ఇచ్చినట్లు స్థానిక తహసిల్దార్ చిరంజీవి ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆమె స్పందిస్తూ షాపును క్లోజ్ చేయించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ధరల పట్టీ లేకపోయినా, నాణ్యత ప్రమాణాలు పాటించకపోయినా, కాంట్రాక్టు, అనుమతి లేకుండా షాపులు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకోవాలని వారికి దిశా నిర్దేశం చేశారు. ప్రయాణికులకు సదుపాయాలు, సేవల విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని కూడా వారికి చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ, ఇతర అధికారులు ఉన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి : జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.భారతి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవధి కారి సంస్థ ఒంగోలు వారి ఆధ్వర్యంలో మండలంలోని రామాయపట్నం గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు గ్రామాలలో పేదరిక నిర్మూలన, బాలల సంరక్షణ, హక్కులపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధా న న్యాయమూర్తి ఏ.భారతి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందాలని, 14ఏళ్ల లోపు బాల బాలికలు ఉచిత నిర్బంధ విద్యను అందిపుచ్చుకోవాలన్నారు. సబ్ కలెక్టర్ శ్రీపూజ మాట్లాడుతూ ప్రతి గ్రామసడక్ యోజన పథకం కింద ప్రతి గ్రామానికి రోడ్డువేయాలని, అర్హత ఉన్న వారికి ప్రభుత్వ పథకాలు అందని పక్షాన తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్, కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి బి.రూపశ్రీ, కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి శోభ, సింగరాయకొండ, కందుకూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు, సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది, మండల తహసీల్దార్, కోర్టు సిబ్బంది, న్యాయ సేవా సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రన్న పాలనలో రైతే రాజు

కల్తీ విత్తనాల పట్ల వ్యవసాయ అధికారులు కఠినంగా వ్యవహరించాలి

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీని కలిసిన జిల్లా వ్యవసాయ అధికారులు



దర్శి, మేజర్‌న్యూస్: రైతును రాజును చేయాలన్నదే చంద్రబాబు కల అని దాని నెరవేర్చడానికి అధికారులు కృషి చేయాలని, రాష్ట్రంలోని రైతుల పండించిన వర్జినియా, వైట్ బర్లి బ్లాక్ బార్లీ, సిరి పొగాకులను పండించిన రైతులు నష్టపోకూడదు అనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 400 కోట్ల రూపాయలను ఏర్పాటు చేసి మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేయటం దేశ చరిత్రలోనే ఇదే ప్రధమమని దర్శి నియోజకవర్గ టిడిపి నుంచి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. తన నివాసంలో శనివారం సాయంత్రం వ్యవసాయ అధికారులు జె.డి.ఎ శ్రీనివాసరావు, ఎడి బాలాజీ నాయక్, ఎఓ అనురాధ దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ రైతుల అభ్యున్నతికి మన కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసం, ప్రజల బాగోగులు కోసం మన పాలకులు పడుతున్న తపన చూస్తున్నాం. అదే స్ఫూర్తితో అధికార యంత్రాంగం పనిచేయాలని ఆమె కోరారు.

## రాష్ట్రానికి ద్రోహం చేయవద్దు

సాగునీటి ప్రాజెక్టులపై ప్రైవేట్ పెత్తనం సహించం

మీడియాతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజం



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పటం హాస్యాస్పదంగా ఉందని, అలా చేస్తే రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేసినట్టేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రైవేట్ వ్యక్తుల భాగస్వామ్యం ఎక్కడా లేదన్నారు. కొత్తగా ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం, బనకచర్ల ప్రాజెక్టుల నిర్మాణంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ప్రైవేటు వ్యక్తుల భాగస్వామ్యంతో ప్రాజెక్టును నిర్మిస్తామని ఇరిగేషన్ శాఖ మంత్రి చెప్పటాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఆగస్టు 23, 24,25 తేదీల్లో ఒంగోలులో సిపిఐ రాష్ట్ర మహాసభల్లో జరుగుతున్న రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అవసరమైన సంక్షేమంపై చర్చించి తీర్మానించి ప్రజల ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ వెంకట్రావు,నగర పార్టీ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు,ఎ.ఐ.వై. ఆఫ్ రాష్ట్ర అధ్యక్షులు యుగంధర్ లు పాల్గొన్నారు.

# జడ్పీ నిధులను వైకాపా నేతలకు కట్టబెట్టిన ఛైర్మన్

జనం మీద పడి ప్రాణాలు తీస్తున్న ప్యాలెస్ రాక్షసుడు

గంజాయి బ్యాచ్‌లను పరామర్శించి గ్రామాల్లో అశాంతి

2029 నాటికి వైకాపా భూస్థాపితం ఖాయం

లిక్కర్ స్కాం చెవిరెడ్డిపై బూచేపల్లికి ఎందుకంత ప్రేమ

బూచేపల్లి గెలిచింది కూడా లిక్కర్ స్కాం డబ్బుతోనేనా?

పావలా శ్యామల.. పవన్, లోకేష్ అన్నలను విమర్శించే స్థాయా...?

విలేకరుల సమావేశంలో దర్శి తెదేపా నేతలు



దర్శి, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్తు నిధులను వైసీపీ నేతలతో ఎలాంటి పనులు చేయకుండా బిల్లులు చేయించి వాటిని నొక్కేసిన ఘనత ఆ పార్టీ నాయకులదని టిడిపి నేతలు విమర్శించారు. దర్శిలోని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ నివాసంలో శనివారం విలేకరుల సమావేశం మాట్లాడారు. జగన్ రాక్షసుడు కాదూ, మీరేం భయపడొద్దు అంటూ వైసీపీ సైకో బ్యాచ్, జనం మధ్యకు వస్తూ ప్రజలను నమ్మించే మోసం చేస్తున్నారని, అయినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, జగన్ వచ్చాడంటే చావు మేళం మోగినట్టేనని భయపడుతున్నారని అన్నారు. అందుకే జనాల్లో ఉన్న భయాన్ని పోగొట్టేందుకు పిల్ల రాక్షసులు బయలుదేరారన్నారు. కారుమూరి కారుకూతలు మానుకోవాలని హితవు పలికారు. పావలా శ్యామల మీరు లోకేష్ అన్న గురించి మాట్లాడే సినిమా లేదు నీస్థాయి మర్చిపోయి మాట్లాడొద్దని హెచ్చరించారు. అసెంబ్లీకి ఎందుకు వెళ్ళలేదంటే సమాధానం చెప్పకుండా ప్రజాక్షేత్రంలోకి వస్తూ ప్రాణాలు తీస్తూ, గొడవలు, అల్లర్లు సృష్టించడానికి వస్తున్నారని దుయ్యబట్టారు. ఏడాది క్రితం జరిగిన ఎన్నికల్లో బెట్టింగులు పెట్టి ప్రాణాలొదిలిన వ్యక్తిని చూడడానికి వచ్చి ముగ్గురు ప్రాణాలు పొట్టను పెట్టుకున్నాడు సైకో జగన్‌రెడ్డి అన్నారు. పొదిలిలో రైతుల పొగాకును ధ్వంసం చేశారని, గుంటూరులో మిర్చిని దొంగతనం చేసిన చరిత్ర వైసిపిదని అన్నారు. జగన్‌ను చూసి తెలుగుదేశం భయపడడం లేదని, రాక్షసుడు జనంలోకి వస్తున్నాడని బెంబేలెత్తిపోతున్నారన్నారు. ఆనాడు చంద్రబాబు నాయుడు ఎర్రగొండపాలెం వస్తే రాళ్ళు వేయించిన సంగతి గుర్తులేదా అని ప్రశ్నించారు. గుర్తులేదా అని ప్రశ్నించారు. రాజధానిలో చంద్రబాబు రాకుండా అడ్డుకున్నది మీరు కాదా అని గుర్తుచేశారు. పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే హక్కు మీకుందా అన్నారు. ప్రజల విశ్వాసం కోల్పోయినా మీకు ఏమాత్రం బుద్ధి రాలేదన్నారు. ఈ సమావేశంలో దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండలాల పార్టీ అధ్యక్షులు, మరెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వరరెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు పుల్లచెరువు సత్యనారాయణ (చిన్న), నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు గుర్రం బాలకృష్ణ, అంబటి గోవిందరెడ్డి పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి: కలెక్టర్



మార్కాపురం, మేజర్‌న్యూస్: శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్ధంగా అమలు చేయటంపై మరింతగా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. శనివారం మార్కాపురంలోని శ్రీనివాస ఫంక్షన్ హాలులో జరిగిన డివిజన్‌లోని మండల, డివిజన్ స్థాయి అధికారుల ప్రత్యేక సమావేశంలో స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల పురోగతిపై శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. సంబంధిత శాఖలు మరింత సమన్వయంతో పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. క్షేత్రస్థాయి సమస్యలను జిల్లా అధికారులు పరిష్కరించాలని, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని ఆమె సూచించారు. పథకాల అమలులో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్తే, వారు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. పి.ఎం .జన్‌మన్ పథకంలో భాగంగా గిరిజన ఆవాస గ్రామాలలో అర్హులకు ఇల్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. 'తల్లికి వందనం' డబ్బులు జమ కావటంలో ఈ-కేవైసీ సమస్యలు ఉంటే వాటిని త్వరగా పరిష్కరించి లబ్ధిదారులకు ఆర్థిక ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ శ్రీ.సహదిత్ వెంకట త్రివినాగ్, మార్కాపురం, గిద్దలూరు అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్లు జి.సందీప్ కృపాకర్, నిషా కుమారి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి హామీని అమలు చేస్తాం

**మొదటి పేజీ తరువాయి** ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళినప్పుడు మహిళలు ఆశీర్వదించారు ప్రభుత్వ పథకాలు అందాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గౌడవెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ జంపని రామచంద్రరావు, బలగాని వెంకటేశ్వరరావు బలగాని బోసు, కొత్తపట్నం, పల్లెపాలెం గ్రామాల నుంచి టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ప్లాస్టిక్ రక్కసిని నిర్మూలిద్దాం

**మొదటి పేజీ తరువాయి** కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వలన ఆరోగ్యానికీ, పర్యావరణానికీ ప్రమాదమని చెప్పారు. మార్కెట్‌కు వచ్చే ప్రజలు సాధ్యమైనంత వరకు బట్టతో, నారతో చేసిన సంచులను వినియోగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగ రహిత మార్కాపురం ఆవిష్కరణకు ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిన చర్యల వలన ప్రజల్లోనూ, వ్యాపారుల్లోనూ కొంత మార్పు వచ్చిందని, దీనిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మార్కెట్లోని దుకాణాలను సందర్శించి



సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను విక్రయించవద్దని షాపుల యజమానులకు వారు సూచించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి గడియారం స్తంభం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం చేపట్టారు.



కాలుష్య కారక ప్లాస్టిక్‌ను తాము వినియోగించబోమని, పర్యావరణాన్ని కాపాడుకునే విషయంలో తమవంతు బాధ్యత నిర్వహిస్తామని ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వారితో ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో



సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, జడ్పీ సీఈవో చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ నారాయణ, తహసీల్దార్ చిరంజీవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# 'సుపరిపాలన తొలి అడుగు'లో పువ్వాడి వెంకటేశ్వర్లు

పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తున్న విశ్వసనీయ పాలన ఫలితంగా ప్రతి ఇంటికీ సంక్షేమం చేరింది. అందుకే ఒకే ఏడాదిలో రాష్ట్ర ప్రజల్లో భరోసా నెలకొందని గర్వంగా చెప్పగలము అని పామూరు మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుక్కాపురం గ్రామంలో శనివారం జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను



కరపత్రాల ద్వారా వివరించారు. వృద్ధులకు పెన్షన్‌లు, రైతులకు రాయితీ విత్తనాలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, అమ్మఒడి, నిరుద్యోగులకు ఉద్యోగ హామీ ఇవన్నీ ప్రభుత్వం మాటలు కాదు చేతల్లో చూపిన అభివృద్ధి సంకేతాలు అన్నారు. ప్రజల జీవితాల్లో ఈ మార్పు సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యమైంది అని వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు ఆడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, జిల్లా నాయకులు యారవ ప్రసాద్ రెడ్డి, క్లస్టర్ ఇంఛార్జి గుంటుపల్లి శ్రీనివాసులు, మోపాడు నీటి సంఘం వైస్ చైర్మన్ మొరుబోయిన నరసింహారావు, గ్రామ అధ్యక్షుడు మొరుబోయిన రాజేంద్ర, టిడిపి నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపెయిన్

మార్టూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ వారి యొక్క ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భాగమైన డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవి/ఎయిడ్స్ (దిశా) వారు, బాపట్ల జిల్లా మార్టూరు మండలం జొన్నతాళి గ్రామంలో 104 వైద్య బృందం యొక్క సమన్వయంతో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపెయిన్ (సమగ్ర ఆరోగ్య ప్రచారం కార్యక్రమం) విజయవంతం చేశారు. ఈ ప్రచారంలో భాగంగా, సాధారణ ప్రజలకు మరియు వనరబుల్ జనాభాకు 35 మందికి హెచ్ఐవి, సిఫిలిస్, హెపటైటిస్ బి, సి పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ ఇంటిగ్రేటెడ్ హెల్త్ కాంపెయిన్ (సమగ్ర ఆరోగ్య ప్రచార కార్యక్రమం)లో డాక్టర్ పద్మజ, శ్రీనివాసరావు ఐసీటీసీ కౌన్సెలర్ మార్టూరు, వసంత ల్యాబ్ టెక్నీషియన్‌తో పాటు స్థానిక హెల్త్ టిబిఎన్జీఓ సిబ్బంది, రాజేష్, ఏఎన్ఎం శివకుమారి మరియు ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## కెవిఎన్ఎల్ ప్లస్ కళాశాలలో సరస్వతీ విగ్రహ నిర్మాణం

**- భూమిపూజ చేసిన పార్థసారథి, చలపతిరావు**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ఉన్నత ప్లస్ కళాశాల ఆవరణలో చదువులతల్లి సరస్వతీదేవి విగ్రహ నిర్మాణానికి శనివారం కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్థసారథి, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కదిరిపార్థసారథి మాట్లాడుతూ హైస్కూలు ప్లస్ కళాశాల అభివృద్ధికి నిరంతరం సహకారం అందించి వసతులు కల్పిస్తామని విద్యార్థులకు నాణ్యమైన విద్యను భోదించి ఉన్నతస్థాయిలో రాణించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు స్వంతఖర్చుతో కల్పిస్తామని అన్నారు. అదేవిధంగా కళాశాల సువిశాల మైదానంలో కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు ఆర్థిక సహకారంతో చదువులతల్లి సరస్వతీదేవి విగ్రహ నిర్మాణం సరికొత్త అలంకరణతో ఏర్పాటు చేస్తున్నట్లు త్వరితగతిన విగ్రహ నిర్మాణం పూర్తిచేసి ప్రారంభిస్తామని అన్నారు. ఈ సందర్భంగా పూజలు ంచేశారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి, ప్రధానోపాధ్యాయుడు బి.ప్రసాద్, అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు, పియంసి ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్రలో అందరూ భాగస్వాములు కావాలి

వెలిగండ్ల, మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెలలో మూడవ శనివారం చేపట్టే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని వెలిగండ్ల మండలం పరిధిలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని మరపగుంట్ల పంచాయతీ బస్టాండ్ సెంటర్ ఆవరణలో శనివారం కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, డిప్యూటీ ఎంపీడీవో ఒంగోలు అన్నమ్మ, కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పరిసరాలు శుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీ పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై ప్రజల చేత ప్రతిజ్ఞ



కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పారిశుధ్య కార్మికులని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, డిప్యూటీ ఎంపీడీవో ఒంగోలు అన్నమ్మ, కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ అన్నపురెడ్డి కృష్ణారెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు భద్రత అవసరం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ,వారి రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన'శక్తి యాప్'గురించి అవగాహన కల్పించే దిశగా స్థానిక విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లోకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా,బాపట్ల జిల్లా ఎస్పీ.తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు రేపల్లె సబ్ డివిజన్ శక్తి టీమ్ ఇంచార్జి అయిన నగరం ఎస్ఐ భార్గవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి,పాఠశాల బాలికలకు 'శక్తి యాప్' యొక్క ప్రాముఖ్యత, దానిని ఎలా ఉపయోగించాలి అనే విషయాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఎస్ఐ భార్గవ్ ప్రస్తుత సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావించారు. ఆపదలో ఉన్నప్పుడు భయపడకుండా, ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలో వివరించారు. ఈ సందర్భంలో 'శక్తి యాప్' ఒక రక్షణ కవచంలా



ఎలా పనిచేస్తుందో స్పష్టంగా వివరించారు. ఎస్ఐ భార్గవ్ మాట్లాడుతూ,'శక్తి యాప్' ద్వారా బాలికలు ఏదైనా ప్రమాదంలో ఉన్నప్పుడు కేవలం ఒక బటన్ నొక్కడం ద్వారా తక్షణమే పోలీసు సహాయం పొందవచ్చని తెలిపారు. పాఠశాల కరెస్పాండెంట్ ఎం.పి.వెంకట రావు, ప్రిన్సిపాల్ ఫణి పార్థ సారధి మాట్లాడుతూ, మహిళా భద్రతకు సంబంధించి ఎస్ఐ భార్గవ్ అందించిన ఈ అవగాహన కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని అన్నారు.

## 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర' ర్యాలీలో ఎరిక్షన్‌బాబు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం'లో భాగంగా ముఖ్య అతిథిగా ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడవ శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించారు.



గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన విధానం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ఎలక్ట్రానిక్, ప్లాస్టిక్ వ్యర్థాలను గ్రామపంచాయతీవారికి అప్పగిస్తే వారు తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీవో ఎం.నాసర్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి వెంకట మురళి, బట్టు సుధాకర్ రెడ్డి, వల్లపునేని కాశయ్య, కొప్పుల సుబ్బారెడ్డి, ఎస్కే మాబు, దొడ్డ శేషాద్రి, చంటి, ఈదర మల్లయ్య, పటాన్ ఖాన్, డీకే రఫీ, తంగిరాల చెన్నారెడ్డి, రావికింది నరసింహారావు, దేసు నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



## పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**- వైద్యాధికారిణి డాక్టర్ ఎస్‌కె రేష్మ**

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారిని డాక్టర్ రేష్మ కోరారు. శనివారం నాగిరెడ్డిపల్లి పిహెచ్సి పరిధిలోని మొగుళ్లూరు సబ్ సెంటర్ జరిగిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేష్మ మాట్లాడుతూ ఆరోగ్యానికి భద్రత, స్వచ్ఛ ఆస్పత్రి, ఆరోగ్యానికి మైత్రి, ప్లాస్టిక్ కవర్స్‌ను నిషేధించాలని ఆయన అన్నారు. ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశ వర్కర్ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం పుణ్యక్షేత్రంలో శ్రీనివాస్



పామూరు, మేజర్‌న్యూస్: ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం సేవలో ఉన్న కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ శనివారం సింహాచల పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారుల పూర్ణకుంభ స్వాగతంతో విశేష పూజలు నిర్వహించిన అనంతరం తీర్థప్రసాదం, శేషవస్త్రాలను స్వీకరించారు. సింహాచలేశుడి పాదాల వద్ద నిల్చొన్న ఆ క్షణం జీవితంలో మరువలేనిదిగా మారిందన్నారు. నరసింహుడి దయతో ప్రజల ఆశల్ని నెరవేర్చే బాధ్యత నన్ను నిత్యం ముందుకు నడిపిస్తుంది అని యారవ రమా శ్రీనివాస్ పేర్కొన్నారు.

## మోకాళ్లపై మున్సిపల్ కార్మికుల సమ్మె



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అనుసరిస్తున్న అలసత్వ వైఖరిని నిరసిస్తూ శనివారం పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం ముందు మోకాళ్లపై నిల్చుని మున్సిపల్ కార్మికులు తమ నిరసన తెలియజేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం.మురళి మాట్లాడుతూ జిఒ 36 ప్రకారం వేతనం అమలు చేయాలన్నారు. కార్మికులందరికీ గ్రాట్యుటిని అమలు చేయాలన్నారు. పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. నాణ్యమైన పనిముట్లు, చెప్పులు, దుస్తులు అందచేయాలన్నారు. కార్మికులందరికి బీమా తుగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలన్నింటిని వర్తింప చేయాలంటూ కోరారు. తమ డిమాండ్‌లను ప్రభుత్వం కార్మికుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు డి రంగయ్య, సంటయ్య, పి.పాపయ్య, బాలయ్య పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రజలకు అవగాహన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ నిర్మూలన, ప్లాస్టిక్ రహిత సమాజం పట్ల శనివారం సంతనూతలపాడులో ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్ బాబు ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు అధ్యక్షత వహించారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని సీఐ శ్రీకాంత్ బాబు తన ప్రసంగంలో కోరారు. ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సర్కిల్ కార్యాలయం, సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# రోగులకు మెరుగైన సేవలందించాలి

## ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు - ఐసియు, థైరాయిడ్ పరీక్ష పరికరాన్ని ప్రారంభించిన మంత్రి స్వామి





మార్కాపురం, మేజర్‌న్యూస్: రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేలా మార్కాపురం జిజిహెచ్‌ను అభివృద్ధి చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. ఈ ఆసుపత్రిలో అభివృద్ధి చేసిన ఐసీయూ, థైరాయిడ్ పరీక్ష పరికరాన్ని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిలతో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలోని వైద్యులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రికి అవసరమైన సదుపాయాలను కల్పించడంపై ప్రత్యేక సాధించామన్నారు. ఇందులో భాగంగా మూలన పడిన ఐసీయూని పునః ప్రారంభించామని చెప్పారు. వైద్య సేవల అవసరాన్ని గుర్తించి అందుకు తగినట్లుగా డిప్యుటేషన్‌పై వైద్యులను నియమించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిలోని రెండో ఆపరేషన్ థియేటరుకు వారం రోజుల్లోగా ఇన్వర్టర్ ఏర్పాటు చేసేలా, అదే విధంగా మొదటి థియేటర్‌కు బ్యాకప్ సామర్థ్యం పెంచేలా స్థానిక ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటారని మంత్రి చెప్పారు. ఆక్సిజన్ ప్లాంటు, జనరేటర్లు కూడా మంచిగా పని చేసేలా రిపేర్లు చేయిస్తామన్నారు. విద్యుత్ వైరింగ్ సమస్యల పైనా వైద్యులతో చర్చించామని, దీనిని సరి చేసేందుకు ఇప్పటికే అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపినట్లు వైద్యులు చెప్పారని మంత్రి తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో తాను పరిశీలిస్తానన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ఐసీయూ ద్వారా మంచి సేవలు అందించి ఉత్తమ ఐసీయూ విభాగంగా గుర్తింపు పొందేలా పనిచేయాలని వైద్యులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఒంగోలు వెళ్లే మార్గంలో పట్టణంలోని చెరువు కట్ట రోడ్డును కూడా మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారి వెంట సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, మున్సిపల్ కమిషనర్ నారాయణ, తహసిల్దార్ చిరంజీవి, ఇతర అధికారులు ఉన్నారు.









# ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

### ప్లాస్టిక్ ఫ్రీ సిటి నిర్మాణంలో భాగస్వాములు కావాలి

### 'స్వచ్ఛ ఆంధ్ర - స్వరాంధ్ర' ర్యాలీలో ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, బిఎన్, జేసి గోపాలకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్‌ను నిషేదిద్దాం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర అవగాహన ర్యాలీని జేసి గోపాలకృష్ణ, ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ కుమార్‌తో కలిసి పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ మధ్య మధ్యలో ప్రతి షాప్‌ని సందర్శిస్తూ షాప్ యజమానులకు ప్లాస్టిక్ వాడుకోవడం వలన వచ్చే అనర్ధాలు గురించి వివరించారు. ప్రతి షాప్ యజమాని ప్లాస్టిక్ సంబంధిత వస్తువులు అమ్మకూడదని నగరపాల సంస్థను ప్లాస్టిక్ ఫ్రీ సిటీగా నిలిపేందుకు ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలకు బదులు బయోడిగ్రేడబుల్ వస్తువుల్ని ఎలా వాడాలో నగరపాల సంస్థ ప్రజలకు వివరించాలి అన్ని తెలిపారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# డ్రోన్ నిఘాలో ఒంగోలు నగరం

### 35 డ్రోన్ కెమారాలతో నగరంపై నిరంతరం నిఘా

### జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాలతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట





ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేయాలని లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది డ్రోన్ కెమెరాలతో క్షేత్రస్థాయిలో ఒంగోలు టౌన్‌లో 35 డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయటం జరిగింది. ఒంగోలు టౌన్ పరిధిలో శివారు, ట్రాఫిక్ నియంత్రణ, నిర్మానుష్యమైన ప్రదేశాల్లో బహిరంగంగా మద్యం సేవించడం, నేరాలు జరగటానికి ఆస్కారం ఉన్న ప్రదేశాలు, ఈవిటిజింగ్, చైన్ స్నాచింగ్, పేకాట, జూదం తదితర నేరాలపై డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డు కట్టు వేస్తున్నారు. క్రైమ్ ప్రోన్ ఏరియాలపై డ్రోన్ కెమెరాలను ఉపయోగించి నిరంతరం జిల్లా పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న నిశితమైన ప్రదేశాలు పాడుపడిపోయిన బంగ్లాలు, తోటలు, బహిరంగ ప్రదేశాలను, పార్కులు ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి, నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలను అదుపు చేసేందుకు, ప్రజల భద్రతను పెంపొందించేందుకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయటం జరిగింది. జిల్లా పోలీసులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. బైక్ రైసింగ్, ఓవర్ స్పీడ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌లపై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.









# సమగ్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ఎస్సీ కాలనీలో 'సుపరిపాలన తొలి అడుగు'లో ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రతి పేదవారి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించాలని సంకల్పంతో పనిచేస్తుందని ఏడాది కూటమి పాలనలో అన్ని వర్గాల వారు ఎంతో ఆనందంగా ఉన్నారని ముఖ్యంగా మహిళలు వృద్ధులు విద్యార్థులు యువతకు నేరుగా సంక్షేమ కార్యక్రమాలు అందుతుండతో సుపరిపాలన తొలి అడుగులో ప్రజల నుండి అనూహ్యస్పందన లభిస్తుందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సుపరిపాలన ఏడాది తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మీ ఇంటికి వచ్చాం, మీ అభిప్రాయం తెలుసుకోనేందుకు మీ గడపకి వచ్చాం అంటూ దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శనివారం దర్శి పట్టణంలోని నాలుగవ వార్డ్ ఎస్సీ కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రజాభిప్రాయం సేకరించారు. ఏడాది పాలనలో 90 శాతం హామీలను నెరవేర్చి ప్రజల అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా మన కూటమి పాలన సాగుతుంది. దర్శి నియోజకవర్గంలో అభివృద్ధి ఎజెండాగా మనం ముందుకు వెళుతున్నాం. తాగునీరు, రోడ్లు డ్రైనేజీ నిర్మాణం, పారిశుధ్యం మెరుగుదల, క్లీన్ అండ్ గ్రీన్ సిటీ మారుస్తున్నామన్నారు. పార్క్ సుందరీ కరణ వంటి నగరీకరణకు కట్టుబడి పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, నియోజకవర్గంలోని దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మరెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వర రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు పుల్లచెరువు సత్యనారాయణ (చిన్న), దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నిపూడి స్టివెన్, కౌన్సిలర్లు ఇత్తడి సునీత – దినకర్, టిడిపి నాయకులు, సంగ తిరుపతిరావు, అనిల్, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇంచార్జిలు, కె.ఎస్ఎస్ సభ్యులునియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు: డిఓపి విజయలక్ష్మి

పిట్టలవాని పాలెం, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పౌరుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరుగుతోంది. పరిశుభ్రత వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని డి ఓ పి సిహెచ్ విజయలక్ష్మి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహించబడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం లో భాగంగా మూడవ శనివారం మండల పరిధిలోని మంతెన వారి పాలెం గ్రామ పంచాయితీ లో రహదారి వెంబడి,



పంచాయతీ కార్యాలయం, పాఠశాల పరిసరాల వద్ద విస్తృతంగా శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల డివిజన్ మండల ప్రత్యేక అధికారి, డి ఓ పి, సి. హెచ్. విజయలక్ష్మి ఆధ్వర్యంలో మండలం స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొని సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధము పై వ్యాపారం నిర్వహించు యజమానులకు సూచనలు చేసి అందరితో కలిసి మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యం మేరకు శ్రమదానం కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి. శుభ్రతతో పాటు సమాజ సేవ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా తీసుకెళ్లాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు, గ్రామస్తులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



## నూతన పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ పరిధి లో అత్యధిక ఓట్లు కలిగిన పోలింగ్ బూత్ ల స్థానంలో కొత్త పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేసేందుకు పార్టీల నాయకులు ప్రతిపాదనలు అందించాలని వేమూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి నాగిరెడ్డి తెలియజేశారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గంలో ఉన్న ఓటర్లకు సరిపడా పోలింగ్ బూత్ ల ఏర్పాట్లు లేవని ప్రతిపాదనలు ఉన్నాయని అందులో భాగంగా కొత్తగా పోలింగ్ బూత్ ల ఏర్పాటు చేసేందుకు అన్ని పార్టీల నాయకులు ఆమోదయోగ్య మైన ప్రతిపాదనలు అందించాలన్నారు. దాని ప్రకారంగా పోలింగ్ బూత్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నమోదు చేర్పులు మార్పులపై పార్టీ నాయకులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులైన తాడికొండ వెంకటేశ్వర్లరావు, గాదె శివరామ కృష్ణారెడ్డి, బొల్లిముంత ఏడుకొండలు, ఐదు మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.



## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ప్రజాపతి

పామూరు, మేజర్‌న్యూస్: శ్రీ కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షుడు గురజాల శ్రీనివాసులు ప్రజాపతి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని శనివారం దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీవారి దివ్య దర్శనంతో గుండె నిండిపోయిందని తెలిపారు. భగవంతుడి కృపను ఆశ్రయిస్తూ సమాజ హితం కోసం మరింత శ్రద్ధగా ముందుకు సాగుతానని తెలిపారు. అల్లరి గంగాధర్, మాడ మల్లేష్, సాయిబాబా, అల్లరి సాయన్న, గంగాధర్, ముత్యం శ్రీవారిని దర్శించుకున్నారు.

# రైతుల కష్టాలను తీర్చలేని కూటమి ప్రభుత్వం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రైతుల కష్టాలను తీర్చలేని కూటమి ప్రభుత్వం సుపరిపాలన కార్యక్ర మాలను జరుపుకోవడం విడ్డూరంగా ఉందని వేమూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త రాష్ట్ర అధికార ప్రతినిధి వరికూటి అశోక్ బాబు ఆరోపించారు. శనివారం వైసీపీ బృందంతో కలిసి కనగాల అప్ ల్యాండ్ మురుగు కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది రైతులు వరి నాట్లు పూర్తి చేసుకున్న అనంతరం కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు మునిగిపోయి మురుగునీరు బయటకు వెళ్లే ప్రధాన మురుగు కాలువ పూడిపోయి గుర్రపు డెక్కతో నిండిపోవడంతో నెలలు తరబడి నీరు నిలబడి బయటకు వెళ్లే మార్గం లేక పంట పొలాలు పూర్తిగా దెబ్బ తిన్నాయన్నారు. భట్టిప్రోలు లోని చావలి రోడ్డులో ప్రారంభమైన ఈ మురుగు కాలువ కనగాల మీదుగా గూడవల్లి వద్ద గంగోలులో కలుస్తుందన్నారు. వేలాది ఎకరాల పంట భూములలోని మురుగునీరును తరలించుకు వెళ్లే ఈ కాలువ పూర్తిగా గుర్రపు డెక్క తో నిండిపోయి పెద్ద పెద్ద చెట్లు కాలువలోకి విరిగిపడిపోయి నీరు బయటకు వెళ్లే మార్గం లేక పూర్తిగా పాడైపోయిందన్నారు. రైతుల పంట దక్కించుకోవడానికి అత్యంత ప్రధానమైన ఈ మురుగు కాలువ పట్ల కూటమి ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈయన వెంట పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## న్యాయ అవగాహన సదస్సు

బాపట్ల మేజర్ న్యూస్: పట్టణంలోని సూర్యలంక రోడ్డులో గల ఎస్ ఎం మహిళా డిగ్రీ కళాశాల లో విద్యార్థినిలకు ఫోక్సో యాక్ట్, లైంగిక వేధింపుల నిరోధక చట్టం పై బాపట్ల మండల సేవాధికార కమిటీ చైర్మన్ కే శ్యాంబాబు ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా బాపట్ల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) జి. వాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లైంగిక వేధింపులు, అశ్లీలత వంటి నేరాల నుండి పిల్లలను రక్షించడానికి అటువంటి నేరాల విచారణ కోసం వాటికి సంబంధించిన విషయాల కోసం ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయడం జరిగింది అని, పిల్లలకు గృహహింస, భరణం, విద్యాహక్కు చట్టం, ర్యాగింగ్ మొదలగు చట్టాల పట్ల అవగాహన కల్పించారు. ఈ న్యాయ అవగాహన సదస్సుకు న్యాయవాదులు భీమా లీలా కృష్ణ, కంచర్ల రవిబాబు, చొప్పకట్ల రామాంజనేయులు, బి. నాగమణి, మహిళా డిగ్రీ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ ఏవి రమణారావు, కాలేజీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ గుడారంకమ్మ తల్లికి సారె, పసుపు కుంకుమలు



కర్లపాలెం,మేజర్ న్యూస్.ఆషాఢమాసంను పురస్కరించుకుని కర్లపాలెం మండలం పాతనందయపాలెం గ్రామం లోని చీరాల వారి ఇలవేల్పు శ్రీ గుడారంకమ్మ తల్లికి ఎత్రా వారిపాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి గ్రామస్తులతో కలసి సారె, పసుపు కుంకుమలు సమర్పించారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎత్రావారిపాలెం, పాతనందాయపాలెం, కొత్తనందయపాలెం గ్రామ మహిళలు పాల్గొన్నారు

# జాండ్రపేటలో 'స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం'




చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల మండలం జండ్రపేట బీవీ బిఎన్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర– స్వర్ణాంధ్ర దినోత్సవం సందర్భంగా చీరాల ఎంపీడీఓ బి.శివన్నారాయణ ఆదేశాలు ప్రకారం గ్రామంలో విద్యార్థిని విద్యార్థుల, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ, పంచాయతీ సిబ్బంది కలసి అవగాహనా ర్యాలీ నిర్వహించారు. తదనంతరం పంచాయతీ సెక్రెటరీ మండలపు శ్రీనివాసరావు స్వచ్ఛఆంధ్రప్రదేశ్‌లో భాగంగా జాండ్రపేట ఎస్.డబ్ల్యు.పి.సి డంపింగ్ యార్డ్ ఆవరణలో ప్లాస్టిక్ వినియోగం వల్ల వచ్చు అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీవీ బిఎన్ హైస్కూల్ హెడ్మాస్టర్ తేళ్ల రమాదేవి, గ్రామ నాయకులు సిద్ది బుచ్చేశ్వరరావు, పృథ్వి లలిత మోహన్, సజ్జా సూర్య బాలనందం, దున్న శేషా లక్ష్మి, చిన్న రావు, బండారు సుబ్బారావు, చీరాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ పింజల శైలజా, పిఎసిఎస్ చైర్మన్ సప్రం లవ కుమార్, పంచాయతీ, సచివాలయ సిబ్బంది బొడ్డు లలిత కుమార్, బుద్ధి కోటేశ్వరరావు, సజ్జా అంజి బాబు, వంశీ, వీరయ్య, సౌందర్య, రాజ శేఖర్, కొలుకుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవల్ అధికారులతో సమీక్ష

భట్టిప్రోలు(వేమూరు) మేజర్‌న్యూస్: నియోజకవర్గ ఎన్నికల అధికారి అయిన ఈఆర్వో ఎం.నాగిరెడ్డి అధ్యక్షతన బిఎల్వోల కు ఎలక్షన్ ఓటర్ల జాబితా,జెండర్ రేషియో,ఓటర్ ఏజ్, డెత్ ఓటర్ల పై ట్రైనింగ్ ప్రోగ్రామ్ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు తమ విధివిధానాలను ఎలా నిర్వహించాలో వారు క్షుణ్ణముగా వివరించారు. ప్రత్యేక ఓటర్ల దినోత్సవమును తప్పనిసరిగా జరుపుకోవాలని ఆవ శ్యకత ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో ఐదు మండ లాల ఎమ్మార్వోలు ఐదు మండలాల బిఎల్వోలు పాల్గొన్నారు.

## సుపరిపాలనతో ప్రజల గుండెల్లోకి ప్రభుత్వం



పామూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాలన ప్రజల గుండెల్లోకి రావాలి లక్ష్యంతోనే సుపరిపాలన కార్యక్రమం మొదలైంది అని పట్టణ రెండో ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యుడు ఆకుపాటి వెంకటేష్ అన్నారు. పట్టణంలోని బూత్ నెం.279లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి కుటుంబంలో ప్రభుత్వంపై నమ్మకాన్ని బలపరిచేందుకు ఈ చొరవ అని వెంకటేష్ స్పష్టం చేశారు.

## ఘనంగా పందిళ్లమ్మ అమ్మవారి సిడి మహోత్సవం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రావూరిపేట శ్రీ విజయ గణపతి దేవస్థానం వద్ద శ్రీ పందిళ్లమ్మ అమ్మవారి సిడి మహోత్సవం గురువారం ప్రారంభమై పందిళ్లపల్లిలో శుక్ర, శనివారాలు నిర్విరామంగా ఊరేగింపు నిర్వహించి రాత్రి 8 గంటలకు అమ్మవారి ఆలయం చేరుతుందని తిరుమల శ్రీనివాసరావు వివరించారు. ఆదివారం శ్రీ పందిళ్లమ్మ అమ్మవారి ఆలయం వద్ద పొంగళ్ళు



సమర్పించడంతో ఈ కార్యక్రమం ముగుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోలా రామయ్య, తిరుమల సాంబయ్య, రెండా నారపరెడ్డి, ఆనాల పెద నరసింహ, తిరుమల రవితేజ, పందిళ్ళ పల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు బై చెప్పండి



పామూరు, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణ కోసం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిలిపేయాలని సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు పిలుపు నిచ్చారు. తహసిల్దార్ ఆర్.వాసుదేవరావు, ఎంపీడీవో బ్రహ్మయ్య, ఎంఈఓ కోటిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్న అవగాహన కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి అరవింద్ రెడ్డి, షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. 100 మైక్రోన్లకు తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ వస్తువులు నిషేధితులు వినియోగిస్తే ఐదేళ్ల జైలు, లక్ష రూపాయల జరిమానా విధించే అవకాశం ఉంది అని అధికారులు తెలిపారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోళ్ల పద్మజ, జిలానీ బాషా, రాజగోపాల్ రెడ్డి, కొండిశెట్టి వెంకటరమణయ్య, గుత్తి కొండలరావు, నొస్సం నాగేంద్రచారి, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# పేదరికం రూపుమాపేందుకే పి4: గూడూరి ఎరిక్షన్‌బాబు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దోర్నాల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదరికాన్ని రూపు మాపటమే స్వర్ణ ఆంధ్ర 2047 విజన్‌లో భాగంగా ప్రభుత్వం పి4 విధానాన్ని రూపొందించిందని గూడూరి ఎరిక్షన్ బాబు. పేర్కొన్నారు. ఇప్పటికే బంగారు కుటుంబాలను ప్రాథమికంగా సర్వే ద్వారా గుర్తించడం జరిగింది అన్నారు. పి 4 ద్వారా ఎంపిక చేసిన బంగారు కుటుంబాల జాబితాను మరోసారి పున పరిశీలన చేసి మార్పులు చేర్పులతో తుది జాబితాను తయారు చేస్తున్నట్లు తెలిపారు.బంగారు కుటుంబాలను ఆర్థికంగానే కాకుండా చదువు.వైద్యం. ఇతర మౌలిక సదుపాయాల పరంగా అభివృద్ధి చేసేందుకు మార్గదర్శులు తోడ్పాటును అందిస్తారని తెలిపారు. ప్రజల మధ్యలో పి4 గ్రామసభలు జరగాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. అట్టడుగు వర్గంలోని నిరుపేద కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకు వచ్చి బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దడమే పి4 కార్యక్రమం లక్ష్యమని అన్నారు. కుటుంబంలోని పేదరికాన్ని నిర్మూలించడానికి ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే బంగారు కుటుంబాలు ఎంపిక చేశామని, ఎంపికైన జాబితాలను ఆయా గ్రామ సచివాలయ, మండల స్థాయిలో ప్రదర్శించాలని తెలిపారు. గ్రామసభలను నిర్వహించి ఆ జాబితాలో అభ్యంతరాలను స్వీకరించాలని అన్నారు. గ్రామసభలు మొక్కుబడిగా నిర్వహించరాదని, ప్రజల మధ్యలో నిర్వహించాలని చెప్పారు. ఈ విషయమై ముందుగా గ్రామంలో చాటింపు వేయించి, ఇంటింటికీ తెలియ జేయాలని అన్నారు. వచ్చిన అభ్యంతరాలపై సమగ్రంగా రీసర్వే చేపట్టి, తుది నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. తొలగించవలసిన బంగారు కుటుంబాలతోపాటు కొత్తగా నమోదైన కుటుంబాల జాబితాలను సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, ఎంపీడీవో ఎం.నాసర్ రెడ్డి, సెక్రటరీ శివ కోటేశ్వరరావు, ప్రజలు పాల్గొన్నారు.



## గోనె సంచుల వాడకంతో ప్లాస్టిక్ నివారణ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: మానవాళికి ముప్పు వాటిల్లే ప్లాస్టిక్ వాడకం నిషేదించి గొనె సంచులు వాడాలని తహశీల్దార్ షాకిర్ బాష అన్నారు. మూడవ శనివారం పురస్కరించుకుని కర్లపాలెం పంచాయతీ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత ,ప్లాస్టిక్ నిషేధం వంటి వాటిపై కర్లపాలెం హైస్కూల్ నుంచి సంపద సృష్టి కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించారు. తడి పొడి చెత్తపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షాకిర్ పాషా, ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి ఐనంపూడి శ్రీనివాసరావు, కార్యదర్శి సునీత, ప్రధానోపాధ్యాయురాలు విజయశ్రీ,జి.శ్రీనివాసరావు ,ఐసీడీస్ సూపర్వైజర్లు నాగ మల్లీశ్వరి,ఉపాధ్యాయులు ఇనకొల్లు పోలీసురావు,ఫ్రాన్సిస్, నక్కా సంతోష్,జ్యోతి పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత సమాజమే లక్ష్యం




కర్లపాలెం, మేజర్‌న్యూస్: సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ ( సిఫార్డ్ ) బాపట్ల వారి ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం దమ్మనవారిపాలెం సతీష్, అపర్ణ మెరైన్ కంపెనీలలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లా పరిరక్షణ అధికారి పురుషోత్తమరావు ముఖ్యఅతిథిగా హాజరై గ్రామాలలో బాల్యవివాహాల్ని నిరోధించాలని,బాల్య వివాహరహిత సమాజానికి ప్రతి ఒక్కరు చేయాలని తెలియజేశారు. సిఫార్డ్ సంస్థ ప్రతినిధి బడుగు కిషోర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాను బాల్య వివాహరహిత జిల్లాగా రూపొందించుటలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సతీష్ మెరైన్ హెచ్ఆర్ శ్రీనివాసరావు, ఐసిడిఎస్ అవుట్ రీచ్ వర్కర్ సయ్యద్ అబ్దుల్ కరీం,కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హైవెండ్ హైస్కూల్‌లో రంగుల దినోత్సవ వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: హైవెండ్ ప్రైమరీ,హైస్కూల్‌లో శనివారం ఘనంగా రంగుల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో చిన్నారులు, ఉపాధ్యాయులు వివిధ రంగుల ఆకృతులను తయారు చేసి తరగతి గదులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమం చూపరులను ఎంతో ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పెదమల్లు ఉదయ్ చంద్రావు మేనేజింగ్ డైరెక్టర్ సాయి మహేంద్ర బాబు డైరెక్టర్ చాందిని ఉపాధ్యాయులు ఫరీదా, రజియా, అనూష, బ్యూలా, జరీనా,వినీత షబీనా,ద్వారక, రమణ తదితర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి



కర్లపాలెం, మేజర్‌న్యూస్:ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అందరం కలిసి కట్టుగా పనిచేసి గోనె సంచులను వాడాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామ సచివాలయం వద్ద స్వచ్ఛంద్రా-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ నిర్వహించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పి4 తో పేద కుటుంబాల వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి షాహీన,గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లి చిన్న,గరిగంటి శ్రీనివాసరావు,బీసాబత్తుని నాగఅంజనేయులు, గుర్రాల వెంకట రామారావు, సాయన రాంబాబు పాల్గొన్నారు.

## క్యాబినెట్ ఎలక్షన్‌పై విద్యార్థులకు అవగాహన



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపేటలోని నారాయణయ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో విద్యార్థులకు కేబినెట్ ఎలక్షన్‌ను స్కూల్ ప్రిన్సిపాల్ నిరూపమా నిర్వహించారు. ఈ కేబినెట్ ఎలక్షన్‌లో 4వ తరగతి నుండి 10వ తరగతి చదివే విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నిరూపమా మాట్లాడుతూ ఓటు హక్కు వచ్చిన తరువాత ఓటు ఒక్క ప్రాధాన్యత ఏమిటి ఓటు హక్కును ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై అవగాహన కల్పించడం జరిగిందని చెప్పారు. అదేవిధంగా ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల నామినేషన్స్, డిక్లరేషన్ విధానాలను ఇప్పటి నుండే విద్యార్థులకు అవగాహనా కల్పించడం వల్ల వారిలో లీడర్ షిప్ క్వాలిటీస్‌తో పాటు సామజిక బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్సై హరిబాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

బాపట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని జమ్ములపాలెం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జేసిఎన్ ఎంఎం సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు సుజాత అధ్యక్షత వహించగా ఎంఈఓ నిరంజన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 50 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిళ్ళు పంపిణీ చేశారు. అనంతరం సొసైటీ అధ్యక్షులు కన్నెగంటి జాన్ వెస్లీ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సేవా చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాశవర్ధిని, శ్యామసుందరి, భారతి, పాస్టర్ బుర్రా మోజెస్, సభ్యులు జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బి.కే.పాడులో క్లస్టర్ స్థాయి సమావేశాలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు క్లస్టర్ స్థాయి సమావేశాలు బొద్దికూరపాడులో మధ్యాహ్నము నుండి ఉపాధ్యాయులు క్లస్టర్ స్థాయి సమావేశమునకు హాజరయ్యారు. క్లస్టర్ స్థాయి సమావేశాలలో పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ గురించి, స్టూడెంట్స్ అటెండెన్స్, వెనుక బడిన విద్యార్థులకు తీసుకోవలసిన ప్రత్యేక తరగతులు గురించి ఏంఈఓ జీ.సుబ్బయ్య తెలియజేశారు. ఉపాధ్యాయుల కరదీపిక (టీచర్స్ హ్యాండ్ బుక్కు) పరీక్షల అసెస్మెంట్ బుక్ లేట్, హొలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుల చర్చించడం జరిగింది. బొద్దికూరపాడు క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలలో క్లస్టర్ చైర్మన్ పి.సుబ్బారావు, సిఆర్‌పి పీ.మారుతి ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: స్వచ్చంద్రా-స్వచ్ఛ భారత్ కార్యక్రమంను పురస్కరించుకుని కర్లపాలెం మండలం చింతాయపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి పంచాయతీ కార్యాలయం వరకు సర్పంచ్ పీతా శ్రీనివాసరావు, కార్యదర్శి తిరుపతయ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పీతా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు.ప్లాస్టిక్ వాడకంను నిషేధించడం ద్వారా గ్రామాలు కాలుష్య రహితంగా పారిశుద్ధ్యంగా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలుష్య నియంత్రంలో ప్రజలందరూ సహకరించాలి



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని ఈపూరుపాలెం గర్ల్స్ హైస్కూల్‌లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్లాస్టిక్ కాలుష్య నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎల్ డివో పద్మావతి హాజరై అవగాహన కల్పంచారు. గ్రామాల్లో విధుల్లో అవగాహన ర్యాలీ చేపట్టారు. కాలుష్యం నివారణలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఈ ర్యాలీలో మాజీ జడ్పిటిసి గుద్దంటి చంద్రమౌళి, గుర్రం వెంకటేశ్వర్లు, అవ్వరు సాంబయ్య, విన్నకోట జగదీష్, బిట్రా నరసయ్య, ఈపూరుపాలెం గర్ల్స్ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఈపురుపాలెం పంచాయతీ ఈవో, పంచాయతీ స్టాఫ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈపూరుపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె కె.వి.నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ నల్లమడుగుల హైస్కూలుకు బదిలీ అయిన సోషల్ ఉపాధ్యాయుడు భూమిరెడ్డి విష్ణును పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.ప్రసాద్ అధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో సన్మానగ్రహీత విష్ణును సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విధులపట్ల అంకిత భావంతో పనిచేస్తూ పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములై విద్యాభివృద్ధికి కృషిచేసిన ఉపాధ్యా యుడు విష్ణు అని పనిచేసిన ప్రతి పాఠశాలలో గ్రామస్థుల విద్యార్థుల సహచర ఉపాధ్యాయుల అభిమానాన్ని పొందిన ఆదర్శ ఉపాధ్యాయుడు విష్ణు అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.ప్రసాద్, సన్మాన గ్రహీత బి.విష్ణు, ఉపాధ్యాయులు, పియంసి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బిఎన్‌కు ఘన సత్కారం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట పరిధిలోని పీర్లమాన్యం 39వ డివిజన్ నందు శనివారం సాయంత్రం జరిగిన సూపరిపాలన తొలి అడుగు ఇంటింటా టిడిపి కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ కుమార్‌కు స్థానిక టిడిపి నేతలు జెసిబి ద్వారా గజమాలతో ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతున్నట్టు ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ ముందంజలో ఉన్నట్టు ఎమ్మెల్యే వెల్లడించారు. అభివృద్ధి సంక్షేమానికి సంబంధించి ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈ సందర్భంగా కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఆడకా స్వాములు, రాష్ట్ర టిడిపి మహిళా నాయకులు ఆరికట్ల సుమతి, సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, పేర్లమాన్యం టిడిపి నాయకులు కొల్లా మహేష్, అమానుల్లా,



మాజీ వైస్ ఎంపీపీ వాసేపల్లి వెంకటేష్ రెడ్డి, కార్పొరేటర్లు తేళ్ళ చంద్రశేఖర్, నూకతోటి మస్తానమ్మ ఈశ్వరరావు, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు ఎన్.మాధవి లత, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పురాజు శ్రీనివాసరావు, మద్దిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, టిడిపి నాయకులు కే చిన్నారావు, పత్తిపాటి వెంకటేశ్వరరావు, ఎం వెంకట్రావు, బొడ్డపాటి చంద్రశేఖర్, పి.మోహన్, సందీప్, పి.నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.



## గుర్రం వెంకటేశ్వర్లుని పరామర్శించిన అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని 17 బ్లాక్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు గుర్రం వెంకటేశ్వర్లు పరామర్శించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్ మయి చెన్నయ్య ఆధ్వర్యంలో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. శనివారం జరిగిన ఈ ర్యాలీలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తమన్న మల్లికార్జున ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరి రామకోటేశ్వరరావు మరియు ఉపాధ్యాయులు,కార్యాలయ కార్య నిర్వహణ అధికారి నాయక్,సిబ్బంది విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘాన్ని బలోపేతం చేయాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కనిగిరి తాలుకా యూనిట్ కార్యవర్గ సమావేశం శనివారం కనిగిరి పట్టణంలోని వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల నందు ప్రకాశం జిల్లా కార్యవర్గ సభ్యులు రామన వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం సభ్యత్వం, సంఘం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అలాగే బదిలీలపై వెళ్లిన వారి స్థానంలో నూతన కమిటీ సభ్యులుగా కనిగిరి డివిజన్ విఆర్ఓ సంఘం కార్యదర్శి బసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ పిఆర్క్లాస్ 4సంఘం జిల్లా అధ్యక్షులు డి.శామ్యూల్, ఆర్ అండ్ బి సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగి రాయిజ్ బాబా, సచివాలయం శానిటరీ సెక్రటరీ డి.రాజశేఖర్‌ను ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఆర్‌విఆర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణ నాయకత్వంలో జిల్లా కమిటీ ఆదేశాల మేరకు సంఘం సభ్యత్వంను పెంచి ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కనిగిరి తాలుకా యూనిట్ కమిటీ అధ్యక్షులు గుడ్ హెల్ప్ రమేష్ బాబు, కార్యదర్శి సుబ్రహ్మణ్యం కోశాధికారి శ్రీనివాసులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దొనకొండను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలి

దొనకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొనకొండ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి వలసలు నివారించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



స్థానిక వివిపురంలో శనివారం వ్యవసాయ కార్మికుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ 2014 రాష్ట్ర విభజన సందర్భంలో దొనకొండ ప్రాంతం రాష్ట్ర రాజధానిగా మారుతుందని తద్వారా తమ బ్రతుకుల్లో వెనుకబాటు పోయి అభివృద్ధి సాధిస్తామని ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అన్నారు పాలకులు దాన్ని వదిలేసి పారిశ్రామిక కారిడార్ నిర్మించి వలసల నివారిస్తాం వేలాది ఉద్యోగాలు కల్పిస్తామని ఆశలు చూపారని రోజులు గడిచినా పారిశ్రామిక అభివృద్ధి ఒక్క అడుగు ముందుకు పడలేదని అన్నారు. అనేక దేశాల వాళ్లు రావడం భూములు చూసి పోవడం తప్ప ఒక్క పరిశ్రమ కూడా పెట్టలేదని అన్నారు వెనకబడ్డ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం అని పాలకులు చెప్పిన మాటలు నీటిమూటలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది ఎకరాలు ప్రభుత్వ భూములు ఈ ప్రాంతంలో ఉన్నాయని సాగుకి యోగ్యమైన భూములను భూమి లేని ప్రతి పేద కుటుంబానికి రెండు ఎకరాలు చొప్పున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడుగా కొండ చిన్న ముసలయ్య, కార్యదర్శిగా కుందుర్తి చిన్న నరసింహులు, రాయని చెన్నయ్య, ముసుగు నాగమణి, బెల్లం దుర్గ తదితరులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు.



## సూర్యలంక బీచ్‌లో 'స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర'

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలంలోని సూర్యలంక బీచ్ వద్ద మెరైన్ పోలీస్ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా బీచ్ ఒడ్డున వ్యర్థాలను సిబ్బందితో కలసి తొలగించారు. ప్రతిరోజు క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచడం వలన ఆరోగ్య సమాజాన్ని నిర్మించుకోగలమన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగి శుభ్రత, పచ్చదనంపై కట్టుబడి ఉండాలన్నారు. కార్యక్రమంలో మెరైన్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి



దర్శి, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సహిస్తున్నాడని ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు చేసే విధంగా ఆ శాఖ సిబ్బందికి సహకరించాలని, గ్రామాల్లోని ప్రతి ఎకరానికి ఈ క్రాప్ తప్పనిసరిగా చేయాలని వ్యవసాయ శాఖ జేడిఏ ఎస్ శ్రీనివాసరావు ఏవోలు, వీహె చ్‌ఏలకు సూచించారు. మండల కేంద్రమైన దర్శి ఎంపీడీవో సమావేశం హాలు లో జరిగిన ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమానికి జెడిఎ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జెడిఎ శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను తప్పనిసరిగా ఈ క్రాపు నమోదు చేయాలని, ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జెడిఎ ఏవోలను హెచ్చరించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని, అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామాల్లో జరిగే పొలం పిలుస్తుంది ఆర్‌వైఎస్ఎస్ సీఈవో టి.విజయ్ కుమార్ వీడియో ద్వారా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి అవగాహన, వాటి ఉపయోగాలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఏడిఏ కె.బాలాజీ నాయక్, ఒంగోలు ఆత్మ ఏడిఏ విజయ కుమారి, ఏడిఏ నిర్మల, వ్యవసాయ అధికారి ఏం.అనురాధ, మాస్టర్ ట్రైనర్లు వై.మేరీ డేటిల్లా, జె.ప్రభాకర్, ఏవోలు, విహెచ్‌ఏలు, ప్రకృతి వ్యవసాయ శాఖ యూనిట్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం

బాపట్ల, మేజర్‌న్యూస్ : సుమారు 30 సంవత్సరాలు వయసు కలిగిన వ్యక్తి బాపట్ల నిడుబ్రోలు మధ్య రైల్వే ట్రాక్ పై రైలు ప్రమాదానికి లోనై మృతి చెందిన సంఘటన గత సంవత్సరం మే నెలలో జరిగిన ఘటనపై ఐఓ దేవమ్మ కేసు నమోదు చేశారు. కాల సమయం పూర్తయినందున సంబంధిత బంధువులు ఎవరు రానికారణంగా జి అర్ పి ఎస్పై సరస్వతి ఆదేశాల మేరకు ఐఓ దేవమ్మ కేసు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రకటన ద్వారా మృతదేహాన్ని గుర్తించి సంబంధిత బంధువులు బాపట్ల జిఆర్పి పోలీస్ స్టేషన్ నందు సంప్రదించమని కోరారు.

## నామినేటెడ్ పదవులు ఇచ్చిన వారికి జనసేన ఘన సత్కారం

పామూరు, మేజర్‌న్యూస్: సింగిల్ విండో చైర్మన్‌గా ఉప్పలపాటి హరిబాబు, డైరెక్టర్‌గా యలమందల రహిమూల్లాను ప్రభుత్వం నామినేటెడ్ చేసిన నేపథ్యంలో జనసేన పార్టీ పామూరు మండల అధ్యక్షుడు దర్శి ఏడుకొండల నేతృత్వంలో ఘనంగా సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు సంధాని, బాబురావు, ఇంజనీర్ వెంకట్, రామిశెట్టి వీరాంజీ, గోస్ల సునీల్, దేగా సూర్యనారాయణ, బొందిల నారాయణ, నాని నాయుడు, తోట పవన్, పగడాల మల్లికార్జున, దిందు సత్యనారాయణ, వేముల మల్లి తదితరులు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే బూచేపల్లి

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని చినగుడిపాడు దొనకొండ పట్టణంలో పలు కుటుంబాలను దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి శనివారం పరామర్శించారు. దొనకొండ పార్టీ నాయకులు గోన జాకబ్ అన్న సామ్యూల్ అనారోగ్యంతో మృతి చెందగా వారి



కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం గుండె సంబంధిత సమస్యతో బాధ పడుతున్న అజీమ్‌ను కిడ్నీ సమస్యతో బాధపడుతున్న యామిరెడ్డి శంకరమ్మను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. అలాగే మండలంలోని చినగడిపాడు గ్రామంలో ఇటీవల చెట్టు నుండి పడి చనిపోయిన పార్టీ కార్యకర్త సూరా శివారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల కృష్ణా రెడ్డి, విప్పర్ల సుబ్బయ్య, బత్తుల సుబ్బయ్య, షేక్ గఫార్, ముజాయిద్దిన, తమ్మినేని సుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండలు, గొంగటి పోలి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మార్కాపురం బ్రాంచ్ ఎల్ఐసి ఏజెంట్ల సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన బాల నరసయ్యకు సత్కారం

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మార్కాపురం ఎల్ఐసి ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన కొనకనమిట్లకు చెందిన పిల్లి బాలనరసయ్య ను పొదిలి విశ్వనాథపురంలో పలు సంఘాల నాయకులు శనివారం పూల మాలలు వేసి,సాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. ఏకగ్రీవంగా అధ్యక్షులుగాఎన్నికైన సందర్భంగాఏపీ దళిత మహాసభ జిల్లా కార్యదర్శి దర్నాసి పెద్దన్న, కొనకనమిట్ల మండల జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు పీవీ కొండయ్య, దర్జిల సంఘం మాజీ అధ్యక్షులు పిల్లి చిన్న, బాలు ఫ్లెక్సీ డిజైనర్ బాలకోటయ్య,జొన్నలగడ్డ చందు, ఎల్ఐసి ఏజెంట్ మల్లెల సంతోష్, దార్ల నరసింహారావు,వై ఎస్ ఆర్ సి పి కొనకనమిట్ల మండల ఎస్.సి. సెల్ ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ (జగన్), డి. కొండలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి బాల నర్సయ్యలు అభినందనలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంతో గ్రామస్వరాజ్యం స్థాపన



పంగులూరు, మేజర్‌న్యూస్: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపన కోసమే ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తుందని, పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దిమౌలిక వసతులు మెరుగుపరచడం ద్వారా గ్రామాల అభివృద్ధి చెందుతాయని అద్దంకి నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి బాలమ్మ అన్నారు. మండల కేంద్రం పంగులూరు లోని జడ్పీహెచ్ హైస్కూల్ నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూపరాణి ఆధ్వర్యంలో స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధము గురించి అవగాహన కల్పించారు. గ్రామంలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. గ్రామపంచాయితీ నందు గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నందు తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానం, సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధము గురించి అవగాహనా కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ ప్రత్యేక అధికారి (డిప్యూటీ సీఈవో) పి.బాలమ్మ, మండల స్పెషల్ ఆఫీసర్ (ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ) యం.అనంతరాజు, తహసిల్దార్ పి.సింగారావు, డిప్యూటీ.ఎంపీడీఓ కె.సుమంత్, ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ. శివయ్య, జడ్.పి.టి.సి. రాయిని ప్రమీల, మండల టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, గ్రామ సర్పంచ్ గుడిపూడి రామారావు, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన



చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర విజన్ 2047లో భాగంగా ప్రతి నెల 3వ శనివారం జరుగు కార్యక్రమాలలో భాగంగా శనివారం చీమకుర్తి పురపాలక సంఘం నందు ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన ర్యాలీ కార్యక్రమం జరిగింది. ప్లాస్టిక్ వాడకం వలన ప్రకృతికి మానవ సమాజానికి ముప్పు పొంచి ఉన్నదని పలువురు వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు యడ్లపల్లి రామబ్రహ్మం, కాట్రగడ్డ రమణయ్య, సూరంపల్లి హనుమంతరావు, కె.గంగాధర్, గొల్లపూడి కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ డి రమణా రెడ్డి, మున్సిపల్ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఆందోళన ఉధృతం చేస్తాం

### 4వ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె




చీమకుర్తి, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని నిరవధిక సమ్మె నాలుగో రోజు కొనసాగుతోంది.ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి సమస్యలతో కూడిన అర్జీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని లేని ఎడల సోమవారం నుంచి ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. గత సమ్మె కాలపు ఒప్పందాల జీవోలు వెంటనే విడుదల చేయాలని,కార్మికులకు సంక్షేమ పథకాల అమలు చేయాలని, జీవో నెంబర్ 36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులు వేతనాలు ఇవ్వాలని, వయసు 62 ఏళ్లకు పెంపుదల చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పాలేటి ఏడుకొండలు,పాటిబండ్ల పద్మ, టీ నర్సయ్య, పిచ్చయ్య, ఏడుకొండలు, కోటేశ్వరరావు, గోవిందు కార్మికులు పాల్గొన్నారు

## పెదారికట్ల, గొట్లగట్టు క్లస్టర్ సమావేశాలను పర్యవేక్షించిన ఎంఈఓ-2 నరసింహారావు




కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని పెదారికట్ల, గొట్లగట్టు ఉన్నత పాఠశాలలో జరుగుతున్న క్ల స్టర్ సమావేశాలను రెండో విద్యాశాఖ అధికారి బరిగే నరసింహారావు శనివారం పర్యవేక్షించారు. మధ్యాహ్నం 1గంట నుండి 5గంటల వరకు జరిగిన ప్రథమ క్లస్టర్ సమావేశాలలో అకడమిక్ అంశాలు, అడ్మినిస్ట్రేషన్ అంశాలు, పిల్లల లో కనీస అభ్యసన ఫలితాలు సాధించడం గురించి సూచనలు చేశారు. ఈ సమావేశం లో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు పద్మావతి,ఆదినారాయణ, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ఉపాద్యాయులు సి.ఆర్.పి.లు ఐ కిరణ్,టి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## వైకాపా రాష్ట్ర కార్యదర్శిగా బొట్లా రామారావు నియామకం



టంగుటూరు, మేజర్‌న్యూస్: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శిగా బొట్లా రామారావుని నియమించారు. ఈ సందర్భంగా బొట్లా రామారావు మాట్లాడుతూ ఈ నియామకం చేసిన వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రివర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, రీజినల్ కో ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావుకి, జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డికి, మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కి, ఒంగోలు పార్లమెంటు పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డికి యావన్మంది వైఎస్సార్సీపీలోని హితులు, శ్రేయోభిలాషులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు ఉచిత గుండె చికిత్స వైద్య శిబిరం

మార్టూరు, మేజర్‌న్యూస్: హెల్త్ హాస్పిటల్స్ మల్టీ సూపర్ స్పెషాలిటి కేర్ విజయవాడ వారి సౌజన్యంతో రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2గంటలకు సామాన్య మధ్య తరగతి వర్గాల వారికి గుండె జబ్బులతో బాధపడే వారికి ఈ క్యాంపస్ నందు ఏంతో ఖరీదైన వైద్య పరీక్షలు ఉచితంగా చేయబడును అని అవసరం అయినా వారికి ఉచితంగా మందులు అందజేస్తారు. ఈ శిబిరం నందు పేదవారికి ఆర్థిక స్తొమత లేని వారి కుటుంబ సభ్యులు మంచి అవకాశం అని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థలము సాయి రెసిడెన్సీ అపార్ట్మెంట్ ఎన్‌టిఆర్ స్ట్రీట్ సాయి నగర్ మార్టూరు గుంటూరు అపార్ట్మెంట్, ఈ శిబిరం నందు ఉచిత వైద్యం పరీక్షలు, గుండె పరీక్ష, ఈసిజీ, ఎకో గుండె స్కానింగ్, ఈ క్యాంపుకు వచ్చువారు పాత రికార్డులు ఉన్నచో తప్పక తీసుకురావాలని కో ఆర్డినేటర్ రొటేరియన్ కుర్రా వెంకటరామయ్య, రోటరీ ప్రసిడెంట్ మాదాల సాంబశివరావు, సెక్రెటరీ చెరుకూరి నాగేశ్వరావు, ట్రెజరర్ గోనుగుంట్ల రవికుమార్ కోరారు.




## స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర మనందరి బాధ్యత

### - డీఎస్పీ మహమ్మద్ మెయిన్ -

చీరాల,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా చీరాల ఒకటో పట్టణ పోలీస్‌ల ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా డి.ఎస్.పి ఎండి మొయిన్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణ పురవీధుల్లో స్వచ్ఛంద స్వర్ణాంధ్రపై పోలీసులు పలు కళాశాల వవిద్యార్థులతో కలిసి పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి ఎండి మొయిన్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో ఎటు వంటి అనారోగాలు దరిచేరవాన్నారు. సచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతి ష్టాత్మంగా ప్రతి శనివారం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిందని అన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో ఒకటో పట్టణ సిఐ సుబ్బారావు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా శనివారం మండలం లోని ఆనికాళ్ళపల్లె ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు భారతి, అంగన్వాడీ టీచర్ షేక్ షహనాజ్, సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షిం చాలని మొక్కల పెంపకం వలన వాతావరణ కాలుష్యాన్ని నివారించ వచ్చని అంతేకాకుండా సకాలంలో వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులు తమ పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ప్రభుత్వ లక్ష్యానికి కృషిచేయాలని గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భారతి, షహనాజ్, అలేఖ్య, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజంపై విద్యార్థులకు అవగాహన



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శి బి సురేంద్ర ఆధ్వర్యంలో ప్రతి మూడో శనివారం పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం వేటపాలెం జడ్పీ హైస్కూల్ విద్యార్థులతో నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి విద్యార్థులకు సింగల్ ప్లాస్టిక్ యూస్ వల్ల జరిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, హైస్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా రామన్నపేట పంచాయతీ కార్యదర్శి పి.చక్రవర్తి ఆధ్వర్యంలో రామన్నపేట జడ్పీటీసి స్కూల్ నందు పర్యావరణ కాలుష్యంలో ప్లాస్టిక్ పాత్ర గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ అంకదాసు, అంబికా, రేఖ, శ్రీనివాసరావు, అంగన్వాడీ టీచర్స్ కృష్ణవేణి, అలివేలు మంగ, అనురాధ, గంగాధర్, డ్వాక్రా లీడర్ ప్రసన్న, శివ శంకర్ రావు, జి.కృష్ణ, ఖాతాచార్యులు, శ్రీకాంత్ వర్మ, మల్లికార్జున, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ సమాజానికి పెనుముప్పు: ఎంపిడిఓ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ వాడకం వలన సమాజానికి పెను ముప్పు అని చీమకుర్తి ఎంపీడీవో కే రాఘవేంద్ర పేర్కొన్నారు. జిల్లా పంచాయతీ అధికారి వారి ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారం లి"స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర"లి కార్యక్రమంలో భాగంగా శనివారం చీమకుర్తి మండలంలోని ఆర్. ఎల్.పురం సుప్రీం ఎల్‌టిసిలో 2025లిజూలై నెల థీమ్-ప్లాస్టిక్ కాలుష్యానికిలిముగింపు కార్యక్రమంలో భాగంగా "ప్లాస్టిక్ వద్దు-బట్ట సంచులే ముద్దు" అనే నినాదంతో ఆర్ఎల్.పురం గ్రామంలో ర్యాలీలు, మానవహారం మరియు ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా మొక్కలను నాటించడం జరిగింది.

# పోలీసు, న్యాయ వ్యవస్థల సమన్వయం ఎంతో కీలకం

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతి – ఆధునిక సాంకేతికతతో కేసుల పరిష్కార వేగాన్ని పెంచాలి**

**– ఎస్పీ ఏఆర్ దామోదర్ – పలు శాఖల సమన్వయంతో పోలీసుల సందేహాల నివృత్తి**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలోని పోలీసు, రెవెన్యూ, న్యాయ, రవాణా, విద్యా, వైద్య, ఇతర శాఖల ఉన్నతాధికారుల సమక్షంలో ఒంగోలు సమీపంలోని రైజ్ కాలేజీలో అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశాన్ని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా జడ్జి ఏ.భారతి మాట్లాడుతూ నేర నియంత్రణలో పోలీసు, న్యాయ వ్యవస్థల సమన్వయం ఎంతో కీలకమని పేర్కొన్నారు. నేరాల విచారణ వేగవంతంగా జరిగే విధంగా సాక్ష్యాలు సమర్పించాలని, న్యాయ విచారణ సరైన దిశలో సాగుతుందన్నారు. పోలీసులు నమోదు చేస్తున్న కేసుల నాణ్యత, సాక్ష్యాల మీద న్యాయ తీర్పులు ఆధారపడతాయని అభిప్రాయపడ్డారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ మాట్లాడుతూ గడచిన ఆరు నెలల నేరాల తీరును విశ్లేషించడం ద్వారా, నేర నియంత్రణకు అనుసరించాల్సిన విధివిధానాలపై ఒక అవగాహన ఏర్పడు తుందన్నారు. వాటికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవడానికి వీలు పడుతుందన్నారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే. నాగేశ్వరరావు, ఒంగోలు డి.ఎస్.పి ఆర్. శ్రీనివాసరావు, దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి రమణ కుమార్, ఏఆర్‌డి ఎస్ పికే శ్రీనివాసరావు,ి ప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వై ప్రశాంతి కుమారి,జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు వసుంధర, స్పెషల్ పీపీ జి.శ్రీనరెడ్డి, సబ్ రిజిస్టర్ కె. శ్రీనివాసరావు,జిల్లా జైలర్ అప్పలనాయుడు, ట్రాన్స్కో ఈఈ వీరయ్య, ఎన్ హెచ్ ఏఐ పిడి అనిల్ కుమార్ రెడ్డి, ఆర్ అండ్ బి గోపి నాయక్, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, అడిషనల్ పిపిలు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలను మోసగించిన వైకాపా : డాక్టర్ ఏలూరి



మార్కాపురం, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సీపై బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి విమర్శించారు. గత వారం రోజులుగా ప్రకాశం జిల్లాలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అంటూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాది తిరగకుండానే ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ముందు గత ఐదేళ్లలో జిల్లాకు వైసీపీ చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు. జిల్లాలో అతి ముఖ్యమైన వెలిగొండ ప్రాజెక్టును పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసి రైతులను మోసం చేశారని అన్నారు. అలాగే దొనకొండలో కేంద్రప్రభుత్వం పారిశ్రామిక కారిడార్‌ను సూచిస్తే దానిపై గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అలాగే రామాయపట్నం పోర్టు నిర్మాణం పనులు అసంపూర్తిగా చేశారని దుయ్యబట్టారు.. మార్కాపురంలో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తామని పునాదులు తవ్వి అలాగే వదిలేశారని.. పైగా కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టలేదని ఆరోపించడం వారి మోసపూరిత ధోరణికి నిదర్శనం అన్నారు. జిల్లా అంతటా వందల కిలోమీటర్ల మేర రోడ్లు పాడవుతే కనీసం 10 కిలోమీటర్లు కూడా రోడ్లు నిర్మించిన పాపాన పోలేదన్నారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే రోడ్లు సర్వాంగ సుందరంగా మారుతున్నాయని చెప్పారు. జిల్లాల పునర్విభజనలో పశ్చిమ ప్రకాశం జిల్లాకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించిన ఏలూరి.. ఈ ప్రాంత ప్రజల మనోభావాలను కనీసం పరిగణలోకి తీసుకోలేదన్నారు. జిల్లాకు ఇంతలా వెన్నుపోటు పొడిచిన వైసీపీ నేడు ఏ మొహం పెట్టుకొని ప్రజల్లోకి వెళుతుందో చెప్పాలన్నారు.. వెలిగొండ ప్రాజెక్టు యొక్క స్వరూప స్వభావం తెలియని వారు కూడా ఈ ప్రాజెక్టుని సందర్శించి నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని.. అలాంటి వారు గత ప్రభుత్వం చేసిన అన్యాయం గురించి కూడా ప్రజలకు వివరిస్తే బాగుంటుందని సూచించారు.. ఈ ప్రాజెక్టు కింద నిర్వాసితులకు ఇవ్వాల్సిన ఆర్ అండ్ ప్యాకేజి ఇవ్వకుండా ఇప్పుడు కూటమి ప్రభుత్వాన్ని ఇవ్వాలని డిమాండ్ చేసే నైతిక హక్కు వారికి లేదని వ్యాఖ్యానించారు.. కూటమి ప్రభుత్వం త్వరలోనే వెలిగొండను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తుందన్నారు.. అలాగే జిల్లాలో పెద్దఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు.. జిల్లా ఏర్పాటు కూడా చేస్తుందని డాక్టర్ ఏలూరి ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ఏర్పాటు అయితే కేంద్రీయ విద్యాసంస్థలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.. చివరిగా.. జిల్లాకు మీరు వెన్నుపోటు పొడిచారు కాబట్టే ప్రజలు మీకు ఓటు పోటు పొడిచారని చమత్కరించారు డాక్టర్ రామచంద్రారెడ్డి.

## ప్లాస్టిక్ నివారణతో స్వచ్ఛ ఆంధ్ర




యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: స్వర్ణ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర లక్ష్యంగా ముందుకు సాగాలని యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ గూడూరి ఎరీక్షన్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం యర్రగొండపాలెం మేజర్ పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా 3వ శనివారం కచ్చితంగా ఈ కార్యక్రమం జరగాలన్నారు. రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని పరిశుభ్రతలో అగ్రగామిగా నిలపాలన్నారు. ఇంటింటా నూరు శాతం చెత్త సేకరణ జరగాలన్నారు. దానిలో తడి చెత్త, పొడి చెత్త వేరే చేయాల్సిన అవసరం ఉందన్నారు. చెత్త కుప్పలు లేని సమాజం తయారు చేయడమే మన లక్ష్యమన్నారు. నూరు శాతం ప్లాస్టిక్ నివారణ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడం మన బాధ్యత కావాలని అన్నారు. ముఖ్యంగా మండల స్థాయిలో ఎంపీడీవోలు, ఈవోపీఆర్‌డీలు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మలబార్‌లో నెక్లెస్ ఫెస్టివల్




ఒంగోలు, మేజర్‌న్యూస్: మలబార్ గోల్డ్, డైమండ్స్ ఒంగోలు షోరూంలో నెక్లెస్ మేళ ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో భాగంగా ప్రత్యేకమైన నెక్లెస్‌లను మలబార్ గోల్డ్, డైమండ్స్, ఈ నెల 19 నుండి 26వ తేది వరకు ప్రదర్శిస్తున్నారు. ఈ ఆభరణాల అద్వితీయమైన కళానైపుణ్యతతో అంతులేని హుందాతనంతో కూడినవి నగిషీ చెక్కి తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మతకి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ ప్రదర్శనలో ప్రత్యేక్ష ఆకర్షణలుగా 22 క్యారెట్ల పాత బంగారు నగల మార్పిడి పై 0శాతం తగ్గింపు. ఈ పరిమిత కాలపు ఆభరణాల ప్రదర్శనలో అద్భుతమైన బంగారు రత్నాలు, వజ్రాలతో కూడిన నెక్లెస్ ఆభరణాల విస్తృత శ్రేణిలో లభిస్తాయి. ఈ 'నెక్లెస్ ఫెస్టివల్' సందర్భంగా ప్రతి కొనుగోలుపై ప్రత్యేక ఆఫర్లను పొందండి. బంగారు ఆభరణాల, రత్నాభరణాలు తరుగు చార్జీలపై ఫ్లాట్ 30శాతం తగ్గింపు, వజ్రాభరణాల వజ్రాల విలువపై 30శాతం వరకు తగ్గింపు పొందండి తెలిపారు.

## నేడు శాఖాంబరిదేవి అలంకరణలో దర్శనం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వల్లూరమ్మ దేవస్థానము నందు ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారు ఈ నెల 20వ తేది ఆదివారం శాఖాంబరిదేవి అలంకరణలో దర్శనం ఇవ్వనున్నారు. ఆషాడ మాసం పంటలు పండే సమయమని ఈ సమయంలో శాఖాంబరి దేవిని పూజించడం వలన రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉంటారని నమ్మకం. భక్తులు అందరూ ఆదివారం శాఖాంబరి దేవి అలంకరణలో శ్రీ వల్లూరమ్మవారిని దర్శించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు అని ఆలయ కార్యనిర్వహణాధికారి తెలియచేశారు.

## ఖరీఫ్ పంటల సాగులో సాంకేతిక పద్ధతులు పాటించాలి




దర్శి, మేజర్‌న్యూస్: ప్రస్తుతం ఖరీఫ్ కాలానికి రైతులు సన్నద్ధమవుతున్నారని, ఇటువంటి పరిస్థితుల్లో రైతులు సాగు చేస్తున్న పంటల్లో సరైన సాంకేతిక పద్ధతులు పాటించినట్లయితే నాణ్యమైన దిగుబడిన సాధించవచ్చుని జిల్లా వ్యవసాయఅధికారి ఎస్.శ్రీనివాసరావు సూచించారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో, వ్యవసాయపరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త హెడ్ డా.సంధ్యారాణి అధ్యక్షతన నిర్వహించిన శిక్షణ సందర్శన కార్యక్రమానికి శ్రీనివాసరావు విచ్చేసి రైతులు శాస్త్ర సాంకేతిక పద్ధతులు పాటించినట్లయితే ఖరీఫ్ కాలంలో మంచిదిబడులు సాధించవచ్చుని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డా.పి.సంధ్యారాణి మాట్లాడుతూ రైతులందరూ ప్రస్తుతం ఖరీఫ్ కాలంలో పంటల రకాలు వాటి లక్షణాలు తెలుసుకొని వారి పొలాల్లో సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆత్మ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ నిర్మల, వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా. సి.హెచ్. వరప్రసాద్, వ్యవసాయ పరిశోధన స్థానం రీసెర్చ్ అసోసియేట్స్ డాక్టర్ సుమన్, హరిత కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలపై దృష్టి సారించాలి




దర్శి, మేజర్‌న్యూస్: చెత్త నుండి సంపత్ తయారు చేసే కేంద్రాలపై అధికారులు దృష్టి సారించాలని డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాసరెడ్డి కోరారు. దర్శి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి, డివిజన్ పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి పంచాయితీ కార్యదర్శులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిరోజు డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్, గవర్నమెంట్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ పైన, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలపై పంచాయితీ కార్యదర్శులతో రివ్యూ జరిపి వారికి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల డిప్యూటీ ఎంపీడీవో ఆవులు సుధాకర్ రావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం పర్యవరణానికి ప్రమాదకరం



దర్శి, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణాన్ని కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. దర్శి పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రాన్ని పరిశుభ్రంగా పచ్చదనంతో ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పట్టణ పరిధిలో ప్లాస్టిక్ వాడకం నిషేధించడంపై జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వద్ద నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది మెప్మా, మున్సిపల్ కార్యాలయం సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పోలీస్ స్టేషన్ ఆవరణంలో శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం ఎస్సై సంపత్ కుమార్ నిర్వహించారు. ఆవరణంలో వున్న చెత్త, పిచ్చి మొక్కలు తొలగించారు. చెత్తను తొలగించిన అనంతరం చీపుర్లతో పోలీస్ స్టేషన్ ఆవరణం శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యస్ఐతో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.